వారం రోజుల వ్యవధిలో ఇద్దరు ఉద్యోగుల మృతి





# బలగం TV
BALAGAM

నిజమే మా బలం..ప్రజలే మా బలగం

BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com

హైదరాబాద్ ఆదివారం, 29 మార్చి-2026 | balagamtv100@gmail.com | పేజీలు-8




## బెంగాల్లో గెలిచాక ఢిల్లీలో పాగా వేస్తాం

- మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు

కోల్‌కతా,మార్చి28 : కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పై పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ తీవ్ర విమర్శలు చేశారు. ముర్షిదాబాద్లో శుక్రవారం రామనవమి శోభాయాత్ర జరుగుతున్న సమయంలో ఘర్షణలు చోటుచేసుకోవడంపై ఆమె ఆగ్రహం వ్యక్తంచేశారు. పశ్చిమబెంగాల్‌ను ధ్వంసం చేయాలని చూస్తే బీజేపీ దేశంలో అధికారం కోల్పోవడం ఖాయమని అన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో విజయం సాధించిన అనంతరం ఢిల్లీని స్వాధీనం చేసుకోవడానికి అన్ని రాజకీయ పార్టీలతో కలిసి ముందుకు వెళ్తానని చెప్పారు. పశ్చిమ బెంగాల్‌లోని రాణిగంజ్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే ఇళ్ల పైకి బుల్డోజర్లను ప్రయోగించి ప్రజలందరినీ బయటకు గెంటేస్తారని మమత ఓటర్లను హెచ్చరించారు. తమ గెలుపు కోసం దర్యాప్తు సంస్థలను ఉపయోగించుకుంటూ బీజేపీ నేతలు అన్ని హద్దులను దాటుతున్నారని మండిపడ్డారు. ఆ పార్టీ ఆదేశాల మేరకే ఎన్నికల సంఘం రాష్ట్రంలో ఎలక్షన్స్‌కు ముందు హడావిడిగా 'సర్' ప్రక్రియ చేపట్టిందని ఆరోపించారు. ఓటరు జాబితా నుంచి బెంగాలీ ఓటర్లను తొలగించడానికి ఎన్నికల కమిషన్‌ను బీజేపీ పావులా వాడుకుంటోందని అన్నారు. రాష్ట్రంలో బీజేపీ ఉనికి లేకుండా చేయడం, ఆ పార్టీ నుంచి దేశాన్ని రక్షించడమే తృణమూల్ కాంగ్రెస్ ప్రధాన లక్ష్యమన్నారు. రాణిగంజ్‌లోని పర్వత ప్రాంతాల్లో తరచూ కొండచరియలు విరిగిపడుతుండడం వల్ల అక్కడి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని మమత ఆవేదన వ్యక్తంచేశారు. ఇటువంటి ప్రమాదకర ప్రాంతాలను విడిచిపెట్టి.. సురక్షిత ప్రాంతాలకు వెళ్లే వారికి తమ ప్రభుత్వం గృహవసతితోపాటు రూ.10 లక్షల ఆర్థికసాయం అందిస్తుందని హామీ ఇచ్చారు. బెంగాల్‌లో గెలువగానే దేశంలోని ఇతర రాజకీయ పార్టీలతో కలిసి కేంద్రంలో బీజేపీని గద్దె దించుతానని హెచ్చరిక చేశారు.

# ప్రభుత్వ ఆధీనంలోకి హైదరాబాద్ మెట్రో

- అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం ఆమోదం
- మెట్రో విస్తరణకు మార్గం సుగమం
- తీర్మానం ప్రవేశ పెట్టిన సిఎం రేవంత్



హైదరాబాద్, మార్చి 28: హైదరాబాద్ మహానగర రవాణా వ్యవస్థలో ఒక సరికొత్త అధ్యాయం మొదలైంది. ఇప్పటివరకు ప్రైవేట్ భాగస్వామ్యంతో నడుస్తున్న మెట్రో రైలు ప్రాజెక్టును ప్రభుత్వం పూర్తిగా తన స్వాధీనంలోకి తీసుకోవాలని నిర్ణయించింది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభలో ప్రవేశపెట్టిన తీర్మానానికి సభ ఏకగ్రీవంగా మద్దతు తెలిపింది. ఈ చారిత్రాత్మక నిర్ణయంతో మెట్రో రైలు ఇకపై పూర్తిస్థాయిలో ప్రభుత్వ ఆస్తిగా మారిపోనుంది. నగరవాసుల చిరకాల వాంఛ అయిన మెట్రో విస్తరణకు ఉన్న అడ్డంకులను తొలగించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ సాహసోపేతమైన అడుగు వేసింది. మెట్రో స్వాధీన తీర్మానానికి తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. మెట్రో విస్తరణకు కేంద్రం సహకరించాలని కోరారు. విస్తరణ కోసమే మెట్రో స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ మెట్రో రైలును స్వాధీనం చేసుకోవడానికి సంబంధించి దాదాపు అన్ని ప్రక్రియలు పూర్తయ్యాయి. ఈ నెల 31 నుంచి మెట్రో రైలును నడిపించేందుకు సర్కారు సిద్ధమైంది. ఈ నేపథ్యంలోనే మెట్రో రైలు స్వాధీనానికి సంబంధించి తెలంగాణ అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెట్రో స్వాధీన తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. మెట్రో విస్తరణకు కేంద్రం సహకరించాలని కోరారు. విస్తరణ కోసమే మెట్రో స్వాధీనం చేసుకున్నామని

వివరాలు 3లో..

## మూసీని అడ్డుకుంటే శివతాండవమే



- ప్రజలే అడ్డుకున్న వారికి బుద్ధి చెబుతారు
- మూసీ కాలుష్యాన్ని నిర్మూలనే మా లక్ష్యం
- దేవుడు మాకిచ్చిన అవకాశంగా చూస్తున్నాం
- మంచిరేవులలో ఓంకారేశ్వరాలయ శంకుస్థాపనలో సిఎం రేవంత్

## అయోధ్య యజ్ఞశాలలో భారీ అగ్నిప్రమాదం

- అగ్నికి ఆహుతి అయిన పందిళ్లు
- ప్రమాదంలో ప్రాణనష్టం లేదని వివరణ



అయోధ్య,మార్చి 28 : అయోధ్యలోని యజ్ఞశాలలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. రాజ్‌ఘాట్‌లో బటి బాబా ఆశ్రమం సమీపంలో ఉన్న మహాలక్ష్మి నారాయణ యజ్ఞశాలలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. పెద్ద పెద్ద పందిళ్లు అగ్నికి ఆహుతి అయ్యాయి. భారీ ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపు చేశారు. 10 అగ్నిమాపక వాహనాలు రెండు గంటల్లోనే మంటలను అదుపులోకి తెచ్చాయి. అగ్ని ప్రమాదంలో ఎవరూ ప్రాణాలు కోల్పోలేదని ఉత్తర ప్రదేశ్ రవాణా శాఖ మంత్రి దయాశంకర్ సింగ్ అన్నారు. మార్చి 20 నుంచి మార్చి 28 వరకు యజ్ఞం జరిగిందని.. తొమ్మిది రోజుల పాటు జరిగిన మహాయజ్ఞం ముగిశాక ఈ అగ్నిప్రమాదం జరిగిందని వెల్లడించారు. యజ్ఞశాల ఖాళీగా ఉన్న సమయంలో ఈ ఘటన జరిగిందని.. అదృష్టవశాత్తు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదన్నారు. కానీ లక్షల రూపాయల నష్టం వాటిల్లినట్లు చెప్పారు. దాదాపు ఎకరం విస్తీర్ణంలో ఉన్న యజ్ఞశాల నిమిషాల వ్యవధిలోనే

వివరాలు 3లో..

## పోలీస్ శాఖపై తీవ్ర నిర్లక్ష్యం

- నియామకాల్లో తీరని జాప్యం
- ఆర్టీసీ, బిసి, సంక్షేమంలోనూ అదే వైఖరి
- అసెంబ్లీ నుంచి బిఆర్ఎస్ వాకౌట్



హైదరాబాద్, మార్చి 28: పోలీసులు, ఆర్టీసీ, బీసీ సంక్షేమంపై ప్రభుత్వ వైఖరికి నిరసనగా అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ సభ్యులు వాకౌట్ చేశారు. అంతకుముందు హరీశ్‌రావు మాట్లాడుతూ.. పోలీస్ నియామకాల్లో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందని కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. వడ్డించేవాడు మనవాడు అయితే ఎక్కడున్నా లడ్డూ వస్తుందని అంటారు.. కానీ ముఖ్యమంత్రి వద్దనే పోలీసు శాఖ ఉన్నప్పటికీ ఇంత నిర్లక్ష్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులను అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. రాత్రింబవళ్లు కష్టపడే వారు పోలీసులు అని.. రాష్ట్రం కోసం సమాజం పనిచేస్తున్నారని హరీశ్‌రావు తెలిపారు. పోలీసులను కేసీఆర్ ఎంతగానో గౌరవించారని అన్నారు. 40, 50 పోస్టులను భర్తీ చేశారని తెలిపారు. కొత్త కమిషనరేట్లను ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసుల సంక్షేమంపై తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందని మండిపడ్డారు. కొన్ని జిల్లాలకు మాత్రమే టీఏలు, డీఏలు ఇస్తున్నారని తెలిపారు. ఏడు టీఏ బిల్లులు, మూడు సరెండర్ లీవులు, ఐదు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. పోలీసుల భద్రత


వివరాలు 3లో..

## భూములు లాక్కుంటే చూస్తూ కూర్చోవాల?: మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



హైదరాబాద్,మార్చి28: ప్రజలకు నష్టం జరిగితే..ఆరు నూరైనా అడ్డుకొని తీరుతామని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మమ్మల్ని సామాజిక బహిష్కరణ చేస్తారని సీఎం అంటున్నారని, ఆయన మాటలకు భయపడేది లేదని చెప్పారు. రెండేళ్లు ఆగితే ప్రజలే కాంగ్రెస్‌ను బహిష్కరిస్తారని విమర్శించారు. మూసీ ప్రక్షాళన పేరుతో 10వేల ఇళ్లను కూల్చే ప్రయత్నం చేస్తున్నారు. మూడు వేల ఎకరాలు తీసుకునే ప్రయత్నం చేస్తున్నారు. మేం మూసీకి వ్యతిరేకం కాదు.. ప్రభుత్వం దోపిడీకి వ్యతిరేకం. ఇళ్లు, భూ ములు లాక్కుంటుంటే మేం చూస్తూ కూర్చో వాలా? ప్రజల కోసం కోర్టులకే కాదు.. ఎం త దూరమైనావెళ్తాం సబితా ఇంద్రారెడ్డి అన్నారు.

## పిల్లలకు విషమిచ్చి తల్లి ఆత్మహత్య



సంగారెడ్డి,మార్చి28 : సంగారెడ్డి జిల్లా కంది మండలం జులకల్‌లో శనివారం దారుణం చోటుచేసుకుంది. ఇద్దరు పిల్లలకు విషమిచ్చిన తల్లి.. తానూ ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. మృతులను మమత (28), కుమారుడు మణికంఠ (5), కుమార్తె ప్రళయ (4) గుర్తించారు. వివరాల్లోకి వెళ్తే.. ఈ ఏడాది జనవరిలో రోడ్డు ప్రమాదంలో మమత భర్త మృతి చెందాడు. భర్త చనిపోయడాని మనస్తాపానికి గురైన మమత పిల్లలతో కలిసి ఆత్మహత్యకు పాల్పడినట్లు స్థానికులు చెబుతున్నారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు జులకల్ చేరుకొని వివారాలు సేకరిస్తున్నారు.

## మంత్రి కంపెనీ అక్రమాలను పట్టించుకోరా

- నగరం నడిబొడ్డున అక్రమ మైనింగ్ జరుగుతోంది
- మైనింగ్ వ్యవహారంలో హౌజ్ కమిటీకి హరీష్ రావు డిమాండ్
- హరీష్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క



హైదరాబాద్, మార్చి 28: అక్రమ మైనింగ్ ముఖ్యంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్ మైనింగ్ వ్యవహారంపై అసెంబ్లీలో దుమారం చెలరేగింది. అక్మ మైనింగ్‌పై చర్యలు తీసుకోవడం లేద ంటూ బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపించారు. అసెంబ్లీలో మైనింగ్ అంశంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మె ల్యే హరీశ్ రావు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'కంచె చేను మేసినట్లు... రక్ష కుడే భక్షకుడిలా మారినట్లు అక్రమ మైనింగ్ జరుగుతోంది' అని విమ ర్శించారు. నగరం నడిబొడ్డున అక్రమ మైనింగ్ జరుగుతోందని.. రాఘవ కన్స్ట్రక్షన్స్ నడుపుతున్న క్రషర్లకు ఎలాంటి అనుమతులు లేవని ఆయన ఆరోపించారు. క్రషర్ నడపాలంటే 8 రకాల అనుమతులు కావాలని.. కానీ నిబంధనలు పాటించకుండా నడుపుతున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయానికి కోట్ల రూపాయలు గండిపడుతుంటే ప్రభుత్వం ఏం చేస్తోందని ఆయన ప్రశ్నించారు. మైనింగ్ శాఖ ఇప్పటికే షోకాజ్ నోటీసులు, డిమాండ్ నోటీసులు ఇచ్చినా చర్యలు జరగడం లేదని తెలిపారు. అనుమతులు లేని క్రషర్‌ను మూసివేయాలని పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు మైనింగ్ శాఖ లేఖ రాసినా ఎలాంటి చర్యలు లేవని వ్యాఖ్యలు చేశారు. ఒక క్రషర్ కంపెనీ వల్ల కాలుష్యం పెరుగుతోందని ట్వీట్ పెట్టానని.. ఈ ట్వీట్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ తీవ్రంగా స్పందించారని సభలో హరీశ్ తెలిపారు. 'విచారణ జరిపిస్తారని అన్నారు మంచిదే. పొంగులేటి మంత్రిగా ఉన్నప్పుడు విచారణ జరపడం పద్ధతి కాదు. మంత్రి పదవికి పొంగులేటి రాజీనామా చేసిన తర్వాత విచారణ జరిపించాలి' అని హరీష్ రావు డిమాండ్ చేశారు. 'నాకు పొంగులేటి మంచి మిత్రుడు. ఆయన, నేను కలిసి పనిచేశాం. నాకు వ్యక్తిగత ఉద్దేశాలు లేవు. గతంలో మేం తప్పులు చేశాం కాబట్టి మీరు తప్పులు చేస్తామనడం మంచిది కాదు. ఓబుళాపురం మైన్స్‌పై కూడా సభలో చర్చ జరిగింది. ఓబుళాపురం మైన్స్ విషయంలో హౌస్ కమిటీ వేశారు. ఆరోపణలు చేసిన నాగం జనార్ధన్ రెడ్డిని హౌస్ కమిటీకి హెడ్‌గా పెట్టారు. తప్పు చేయకపోతే హౌస్ కమిటీ వేయండి. సిట్టింగ్ జడ్జితో విచారణ

వివరాలు 3లో..

## అందుబాటులోకి మరో అంతర్జాతీయ విమానాశ్రయం

- నెయిడా జేవర్‌లో దేశంలోనే అతిపెద్ద విమనాశ్రాయం
- ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోడీ
- నోయిడా మూఢ నమ్మకాన్ని చెరిపేసామని వ్యాఖ్య
- పశ్చిమాసియా యుద్ధ ప్రభావం పడకుండా చర్యలు




న్యూఢిల్లీ, మార్చి 28: మరో అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి వచ్చింది. జెవర్ లో నోయిడా అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభిం చారు. ఈసందర్భంగా మోడీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఒకప్పుడు రాజకీయ నేతలు వదిలేసిన ఈ ప్రాంతమే.. ఇప్పుడు ప్రపంచస్థాయి నేతలను ఆహ్వానించేందుకు సిద్ధంగా ఉంది. నేడు దేశానికి గర్వకారణంగా నిలిచిందని మోదీ పేర్కొన్నారు. విపక్ష సమాజ్ వాదీ పార్టీపై విమర్శలు చేశారు. ఆ పార్టీ నేతలు తమ మూఢనమ్మకాలు, పిరికితనంతో నోయిడాను గాలికొదిలేశారని ధ్వజమెత్తారు. అధికారంలో ఉన్నవారు నోయిడాలో పర్యటిస్తే అది వారికి అపశకునంగా మారుతుందనే నమ్మకం ఎంతోకాలంగా ప్రచారంలో ఉంది. దానిని ఉద్దేశించే మోదీ మాట్లాడారు. గతంలో ఉత్తర్‌ప్రదేశ్‌లో అధికారంలో ఉన్న వారు తమ పదవులను కోల్పోతామనే భయంతో ఈ నగరానికి రావడమే మానేశారు. సమాజ్‌వాదీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఓసారి నోయిడాకు వచ్చేందుకు ప్లాన్ చేసుకున్నాను. అప్పుడు

వివరాలు 3లో..

## అత్యవసరంగా ల్యాండ్ అయిన ఇండిగో



**న్యూఢిల్లీ, మార్చి 28:** విశాఖపట్నం నుంచి ఢిల్లీకి ప్రయాణిస్తున్న ఇండిగో విమానం శనివారం ఉదయం ఢిల్లీ విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండ్ అయింది. విమానం గాలిలో ఉండగా ఒక ఇంజిన్‌లో సాంకేతిక లోపం తలెత్తినట్లు పైలట్లు గుర్తించారు. వెంటనే అప్రమత్తమైన పైలట్లు ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ అధికారులకు సమాచారం అందించారు. దీంతో రన్‌వే 28 వద్ద అధికారులు పూర్తిస్థాయి ఎమర్జెన్సీ ప్రకటించారు. విమానాశ్రయం వద్ద ముందు జాగ్రత్తగా అగ్నిమాపక యంత్రాలు, వైద్య బృందాలను సిద్ధంగా ఉంచారు. మొత్తం 160 మంది ప్రయాణికులతో ఉన్న ఈ విమానం ఉదయం 10:59 గంటలకు సురక్షితంగా ల్యాండ్ అవ్వడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ప్రయాణికులందరూ క్షేమంగా ఉన్నారని, వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎయిర్‌లైన్ వర్గాలు తెలిపాయి.


## గోదావరిలోకి దూకి తల్లీబిడ్డల ఆత్మహత్యాయత్నం



### వెంటనే నదిలోకి కాపాడిన మత్స్యకారులు

**భద్రాచలం,మార్చి28 :** భద్రాచలం గోదావరి వంతెన పై శనివారం మధ్యాహ్నం తీవ్ర కలకలం రేగింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచకు చెందిన ఓ మహిళ తన చిన్నారితో సహా వంతెనపై నుంచి నదిలోకి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. స్థానికుల కథనం ప్రకారం పాల్వంచకు చెందిన ఆ మహిళ శనివారం మధ్యాహ్నం తన బిడ్డతో కలిసి భద్రాచలం గోదావరి వంతెన వద్దకు చేరుకుని చిన్నారితో సహ నదిలోకి దూకింది. గమనించిన ప్రయాణికులు, స్థానికులు ఒక్కసారిగా కేకలు వేయడంతో స్థానికంగా ఉన్న మత్స్యకారులు వారిని వెంటనే కాపాడారు. క్షేమంగా తల్లీబిడ్డను బయటకు తీసుకువచ్చి భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. ప్రస్తుతం వారిద్దరి పరిస్థితి నిలకడగా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే వారి ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు.

## మంటలు చెలరేగి కారు దగ్ధం



**యాదాద్రి భువనగిరి,మార్చి28 :** బీబీనగర్ మండలం పరిధిలో జైన్ కంపెనీ సమీపంలో కేపాల్ వద్ద ఓ కారులో అకస్మాత్తుగా మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైంది. ఈ కారు వరంగల్ నుంచి హైదరాబాద్ వైపు ప్రయాణిస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. కారు ఇంజిన్ నుంచి మంటలు రావడాన్ని గమనించిన కారు యజమాని అప్రమత్తమై వాహనం ఆపి, అందులో నుంచి దిగడంతో ప్రాణాపాయం తప్పింది. ఇది గమనించిన స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. కానీ మంటలు వేగంగా వ్యాపించడంతో కారు మాత్రం పూర్తిగా దగ్ధమైంది.

## వారం రోజుల వ్యవధిలో ఇద్దరు ఉద్యోగుల మృతి

### ఆకస్మిక గుండెపోటుతో మృతిపై ఆందోళన



**హైదరాబాద్,మార్చి28 :** హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని జాతీయ స్థాయి వ్యవసాయ పరిశోధన, విద్యా నిర్వహణ సంస్థలో వరుస గుండెపోటు మరణాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. కేవలం వారం రోజుల వ్యవధిలోనే ఇద్దరు ఉద్యోగులు మరణించడం అక్కడి సిబ్బందిని దిగ్భ్రాంతికి గురిచేసింది. తాజాగా శుక్రవారం రాత్రి అనిల్ కుమార్ అనే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి మరణించాడు. బిహార్‌కు చెందిన అనిల్ కుమార్ ట్రైనింగ్ నిమిత్తం హైదరా బాద్‌లోని నార్మ్‌కు వచ్చాడు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి ఆకస్మికంగా ఛాతిలో నొప్పి అంటూ కుప్పకూలాడు. అతనికి చికిత్స అందించే లోపే ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. గత ఆదివారం కూడా నార్మ్‌లో విషాదం చోటుచేసుకుంది. సైంటిస్ట్ దామోదర్ రాత్రి భోజనం చేస్తుండగా ఒక్కసారిగా గుండెపోటుతో మరణించాడు. ఇలా వారం రోజుల వ్యవధిలోనే ఇద్దరు ఉద్యోగులు గుండెపోటుతో మరణించడంతో నార్మ్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి.

# మూసీని అడ్డుకుంటే శివతాండవమే







- ప్రజలే అడ్డుకున్న వారికి బుద్ధి చెబుతారు
- మూసీ కాలుష్యాన్ని నిర్మూలనే మా లక్ష్యం
- దేవుడు మాకిచ్చిన అవకాశంగా చూస్తున్నాం
- మంచిరేవులలో ఓంకారేశ్వరాలయ శంకుస్థాపనలో సిఎం రేవంత్



**రంగారెడ్డి,మార్చి28:** రామప్ప శివుడి సాక్షిగా మూసీ ప్రక్షాళన చేసి తీరుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. రాజకీయ కారణాలతో మూసీ పునరుజ్జీవనాన్ని అడ్డుకోవడం సరికాదని, ఆరు నూరైనా.. అక్కడి సూర్యుడు ఇక్కడ ఉదయించినా ఈ ప్రాజెక్టు ఆగదని తేల్చి చెప్పారు. శనివారం రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం మంచిరేవుల వద్ద ఓంకారేశ్వర ఆలయ నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అలాగే చేవెళ్లలోని ఎంకేపల్లి వద్ద ఆధునిక గోశాలకూ ఆయన శంకుస్థాపన చేశారు. కుటుంబసమేతంగా పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రేవంత్ రెడ్డి ప్రసంగించారు. మంచిరేవుల ప్రాంతాన్ని దక్షిణ కాశీగా తీర్చిదిద్దుతాం. రాజకీయ కారణాలతో మూసీ పునరుజ్జీవనాన్ని అడ్డుకోవడం ఏ సంస్కృతి అంటూ ప్రశ్నించారు.. హైదరాబాద్ నగరం మత సామరస్యానికి వేదిక. మూసీ పరీవాహకంలో చారిత్రక శివాలయాన్ని పునఃనిర్మించాలని ఈశ్వరుని ఆశీర్వాదంతో పనులు మొదలుపెట్టాం. దీనిపై పెడార్థాలు తీసి విమర్శించే వారిపై ప్రజలే శివతాండవం చేస్తారని హెచ్చరించారు. ఆరు నూరైనా ఈ ప్రాజెక్టు ఆగదు.. ఇది శివదీక్ష. రామప్ప శివుడి సాక్షిగా మూసీ ప్రక్షాళన చేసి ఈ ప్రాంతాన్ని దక్షిణ కాశీగా తీర్చిదిద్దుతాం. ఇది ఓట్ల కోసం.. నోట్ల కోసం చేస్తున్న పని కాదు. ఇది చరిత్రలో దేవుడి ఇచ్చిన గొప్ప అవకాశం.. ప్రజల పట్ల మాకున్న చిత్తశుద్ధి. ప్రజలే మాకు దేవుళ్లు. వారి ఆకాంక్షల మేరకే చేస్తున్నాం. చరిత్రాత్మక మందిరాన్ని నిర్మించుకోవడం ఒక చారిత్రక సందర్భం. ఏదో ఒక అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఈ పని జరుగుతోందని అనుకోవట్లేదని సిఎం అన్నారు. శివుని ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదంటారు. ఇది దైవేచ్ఛతో జరుగుతున్న కార్యక్రమం. 8 ఎకరాల్లో రూ.700కోట్లతో ఆలయాలను అభివృద్ధి చేస్తున్నాం. ఈ ప్రాంతానికి 1400 ఏళ్ల చరిత్ర ఉంది. ఈ చరిత్ర కనుమరుగు కాకుండా భవిష్యత్తు తరాలకు అందించాలన్నదే మా ప్రభుత్వ ఆలోచన. మూసీ నది పునరుజ్జీవనం చేయాలని చాలా మంది ప్రయత్నించారు. కారణాలు ఏవైనా ఆ ప్రయత్నాలు ముందుకు సాగలేదు. ఆ అవకాశం మనకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నా అని వివరించారు.. విమర్శలు వచ్చినా, అడ్డంకులు సృష్టించినా దేవుడే వాటిని తొలగిస్తాడు. తెలంగాణ పౌరులకు నా విజ్ఞప్తి ఒక్కటే. చరిత్రను గమనిస్తే నది పరీవాహకంలోనే నాగరికత అభివృద్ధి చెందింది. సముద్ర పరీవాహకంలో వ్యాపారం, ఆర్థిక అభివృద్ధి జరిగింది. మూసా, ఈసా నదులు ఉన్నా సరైన విధంగా మనం ఉపయోగించుకోలేదు. మానవ తప్పిదాలతోనే మూసీ కాలుష్య కారకంగా మారిందని దానిని మార్చాల్సిందేనని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, సిఎస్ రామకృష్ణారావు, డిజిపి శివధర్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం దారుణం

- డ్రిమాండ్ బుక్స్‌లో అవుట్ కమ్ బడ్జెట్ ముద్రించారు
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ జగదీశ్ రెడ్డి

**హైదరాబాద్,మార్చి28 :** కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంపై మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి మండిపడ్డారు. బడ్జెట్‌కు సంబంధించి డిమాండ్ బుక్, అవుట్ కమ్ బడ్జెట్ బుక్ ఒకేలా ఉండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంత నిర్లక్ష్యంగా ఉంటే ఎలా అని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారో? సర్కస్ నడిపిస్తున్నారో అర్థం కావడం లేదంటే నిప్పులు చెరిగారు. జగదీశ్ రెడ్డి మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. డిమాండ్ బుక్స్‌లో అవుట్ కమ్ బడ్జెట్ ముద్రించారని తెలిపారు. అధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరించారని పేర్కొన్నారు. ఆర్థిక మంత్రి తన సొంత ఆర్థిక కారణాలపై బిజీగా ఉన్నట్లు అనిపిస్తుందని విమర్శించారు. తప్పు చేసి సరిదిద్దుకోని అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అవుట్ కమ్ బ్జడెట్, ఈ ఏడాది గ్రాంట్స్ బుక్‌లు ఒకేలా ఉన్నాయని విమర్శించారు. గతంలో సాధించిన ఫలితాలు, ఈ ఏడాది గ్రాంట్స్‌పై ప్రభుత్వానికి స్పష్టత లేదని అన్నారు. డిమాండ్ బుక్, అవుట్ కమ్ బ్జడెట్ బుక్ ఒకేలా కాపీ పేస్ట్ చేశారని అన్నారు. ఉన్నది ఉన్నట్లు రెండు బుక్‌లు తయారుచేస్తే.. ప్రభుత్వం ఎలా నడుపుతున్నారని ప్రశ్నించారు. పవిత్రమైన అసెంబ్లీలో ప్రవేశపెట్టే బిల్లులపై ఇంత నిర్లక్ష్యంగా ఉంటే ఎలా అని ప్రశ్నించారు. ఇది పొరపాటు కాదు నేరమే అని స్పష్టం చేశారు. తక్షణమే తప్పును సర్దుకొని సభకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సభలో ఇదే విషయమై మాట్లాడతానని స్పష్టం చేశారు.



## మైనింగ్, ఇసుక తవ్వకాలపై సీబీసీఐడీ విచారణ

- రాఘవ కన్‌స్ట్రక్షన్ సహా అన్నింటిపైనా దర్యాప్తు
- అక్రమాలను సహించేది లేదని వెల్లడి
- ప్రభుత్వ ఖజానాకు గండికొడితే ఊరుకోం
- అసెంబ్లీలో సిఎం రేవంత్ రెడ్డి ప్రకటన

**హైదరాబాద్, మార్చి 28:** మైనింగ్, ఇసుక తవ్వకాలపై సీబీసీఐడీ విచారణకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈ మేరకు శాసనసభలో ప్రకటించారు. సిరిసిల్ల, నేరెళ్ల ఇసుక మాఫియాపై విచారణ జరిపిస్తాం. సంతోష్‌రావు, ఆయన తండ్రి రవీందర్‌రావుపై విచారణకు ప్రభుత్వం సిద్ధం అని తెలిపారు. గంగుల కమలాకర్ అక్రమ గ్రానైట్ మైనింగ్, వద్దిరాజు రవిచంద్ర కంపెనీ అక్రమ మైనింగ్‌పై విచారణకు సిద్ధం అని ప్రకటించారు. రాఘవ కన్‌స్ట్రక్షన్ తోపాటు అన్నింటిపై సీబీసీఐడీ విచారణకు ఆదేశిస్తున్నాం అని తెలిపారు. విచారణలో నిజాలు నిగ్గు తేల్చి శాసనసభలో నివేదిక పెడతాం. ఇసుక మాఫియా, అక్రమాలకు పాల్పడింది బీఆర్ఎస్ నేతలు, వారి బంధువులే. వద్దిరాజు రవిచంద్ర వంటివారిని బెదిరించి దారిలోకి తెచ్చుకున్నారు. స్వయంగా హరీశ్ రావు తమ్ముడు మహేశ్వర్ రావు ఇసుక మాఫియా నడిపారు. అతడి అక్రమాల వల్లే కేటీఆర్ మైనింగ్ శాఖను తీసుకున్నారని రేవంత్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర ఖజానాకు గండి కొడుతూ సాగే అక్రమ మైనింగ్ వ్యవహారాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభలో అత్యంత కఠినమైన వైఖరిని ప్రదర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయానికి ఎక్కడ గండి పడినా, ఖనిజ సంపద దోపిడీకి గురైనా తాము చూస్తూ ఊరుకోబోమని, అక్రమాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా ప్రతిపక్ష సభ్యులు లేవనెత్తిన రాఘవ కన్స్ట్రక్షన్స్ అంశంపై ముఖ్యమంత్రి సాక్ష్యాధారాలతో సమాధానమిస్తూ, ఇప్పటికే ఆ సంస్థకు నోటీసులు జారీ చేసి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మైనింగ్ శాఖ జరిపిన విచారణలో భాగంగా రాఘవ కన్స్ట్రక్షన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నుండి



భారీ మొత్తంలో పన్నులు వసూలు చేసినట్లు ముఖ్యమంత్రి వివరించారు. సినరేజ్ ఛార్జీల కింద రూ. 1,52,97,825, అలాగే పర్మిట్ ఫీజు కింద రూ. 22,25,446 మొత్తాన్ని ం ఇప్పటికే ఆ సంస్థ నుండి కట్టించుకుందని ఆయన సభకు తెలిపారు. ఎవరైనా మంత్రుల పేర్లు చెప్పుకుని లేదా రాజకీయ పలుకుబడితో పన్నులు ఎగ్గొట్టాలని చూస్తే చట్టం తనపని తాను చేసుకుపోతుం దని, ఖజానాకు రావాల్సిన ప్రతి పైసాను వసూలు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. అక్రమ మైనింగ్‌కు అడ్డుకట్ట వేయడంలో రాజీపడేది లేదని ఈ సందర్భంగా ఆయన తేల్చి చెప్పారు.

## నాసిరకం ఉస్మానియా బిస్కట్ల తయారీ

### టాస్క్‌ఫోర్స్ టీమ్ దాడి: వ్యక్తి అరెస్ట్

**హైదరాబాద్,మార్చి28(ఆర్ఎన్ఎ):** హైదరాబాద్‌లో కొందరు వ్యక్తులు నాసిరకం ఉస్మానియా బిస్కెట్లు తయారు చేస్తూ ప్రజల ప్రాణాలతో ఆటలాడుకుంటున్నారు. ఇప్పటికే అలాంటి ఓ పరిశ్రమను పోలీసులు సీజ్ చేశారు. తాజాగా మరో ఫ్యాక్టరీని కూడా సీజ్ చేశారు. హైదరాబాద్‌లోని కేడీ కాలనీ పరిధిలో ఎటువంటి అనుమతులూ లేకుండా, అపరిశుభ్ర వాతావరణంలో నడుస్తున్న ఉస్మానియా బిస్కెట్ల తయారీ కేంద్రంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు చేశారు. భారీ మొత్తంలో నిల్వ ఉంచిన బేకరీ ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నారు. అహ్మద్ రజా అనే వ్యక్తి పూర్తి అపరిశుభ్ర వాతావరణంలో, నాసిరకం ముడి సరుకులతో ఉస్మానియా బిస్కెట్లను తయారు చేస్తున్నాడు.



ఉత్పత్తులను నగరంలోని వివిధ కిరాణా షాప్‌లు, హోటళ్లు, బేకరీలు, కేఫ్‌లకు సరఫరా చేస్తున్నాడు . ఈ విషయం తెలుసుకున్న టాస్క్‌ఫోర్స్ టీమ్ అతడి తయారీ కేంద్రంపై దాడి చేసింది. అక్కడ ఉన్న యంత్రాలను, ముడి పదార్థాలను, ఉత్పత్తులను స్వాధీనం చేసుకుంది. అహ్మద్ రజాను అరెస్ట్ చేసింది.

## బస్సును ఢీకొన్న కంటెయినర్

**ఖమ్మం,మార్చి28 :** వైరా పోలీస్ స్టేషన్ సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. భద్రాచలం వెళ్తున్న ఖమ్మం బస్సును కంటైనర్ లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో 25 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద సమయంలో బస్సులో 40 మంది ప్రయాణిస్తున్నట్లు సమాచారం. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలికి వచ్చిన పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు.

## ఏడాది చివరికి ఉడాన్ యాత్రి కెఫేలు

### కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్



**న్యూఢిల్లీ,మార్చి28 :** ఈ ఏడాది చివరి నాటికి అన్ని విమానాశ్రయాల్లో 'ఉడాన్ యాత్రి కెఫేలు' అందుబాటులోకి వస్తాయని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు తెలిపారు. ఇప్పటికి 13 విమానాశ్రయాల్లో ఉన్నాయని, ఆదివారం రాజ్‌కోట్ వేదికగా మరో 11 విమానాశ్రయాల్లో ప్రారంభిస్తామని అన్నారు. దిల్లీలో ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. రాజ్‌కోట్, ఛండీగఢ్, ఇండౌర్, జమ్ము, పట్నా, అమృత్‌సర్, వారణాసి, గ్వాలియర్, అగర్తలా, జయపుర, లఖ్‌నవూ విమానాశ్రయాల్లో ఉడాన్ యాత్రి కేఫేలు ప్రారంభిస్తామన్నారు. 50 విమానాశ్రయాల్లో ఉచిత వైఫై సౌకర్యం ప్రారంభించనున్నట్లు తెలిపారు. 10 ఎయిర్‌పోర్టుల్లో కిడ్స్ జోన్‌లు, 16 విమానాశ్రయాల్లో ÷÷-లైబ్రరీ వసతిని కేంద్రం అందుబాటులోకి తీసుకురానుంది. 11 విమానాశ్రయాల్లో స్థానిక ఉత్పత్తులు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేస్తోంది. ఉడాన్ 2.0 కింద అన్ని ప్రధాన ఎయిర్‌పోర్టుల నుంచి చిన్న విమానాశ్రయాలను అనుసంధానం చేస్తోంది.

# ప్రభుత్వ ఆధీనంలోకి హైదరాబాద్ మెట్రో

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్‌లో మెట్రో నెట్వర్క్‌ను భారీగా విస్తరించాలని ప్రభుత్వం ప్రతిష్టాత్మక ప్రణాళికలను సిద్ధం చేసింది. అయితే ప్రస్తుతం ఫేజ్-1 ప్రైవేట్ నిర్వహణలో ఉండటం వల్ల, కొత్తగా చేపట్టబోయే ఫేజ్-2 పనులకు అనేక సాంకేతిక , చట్టపరమైన అడ్డంకులు ఎదురవు తున్నాయి. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం లేవనెత్తిన కొన్ని నిబంధనలను పరిష్కరించాలన్నా, మెట్రో విస్తరణ వేగంగా జరగాలన్నా మొత్తం నెట్వర్క్ ప్రభుత్వ ఆధీనంలో ఉండటం అత్యవసరమని ముఖ్యమంత్రి సభలో వివరించారు. అందుకే ఎల్ అండ్ టీ సంస్థ నుండి మెట్రో ఫేజ్-1ను 'హైదరాబాద్ మెట్రో రైల్వే లిమిటెడ్' ద్వారా స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వం గట్టిగా నిర్ణయించుకుందని వివరించారు. ఈ స్వాధీన ప్రక్రియతో పాటు మెట్రోను నగరం నలుమూలలా విస్తరించేందుకు ప్రభుత్వం భారీ ప్రణాళికలను ఆవిష్కరించింది. ఫేజ్-2ఏ కింద సుమారు 76.4 కిలోమీటర్ల మేర కొత్త మార్గాల నిర్మాణం చేపట్టబోతుండగా, ఫేజ్-2బి కింద మరో 86.1 కిలోమీటర్ల విస్తరణ కోసం ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించారు. ఈ విస్తరణ పూర్తయితే హైదరాబాద్ ప్రజా రవాణా వ్యవస్థ అంతర్జాతీయ స్థాయికి చేరుకుంటుందని ప్రభుత్వం ధీమా వ్యక్తం చేస్తోంది. నగరంలో వేగంగా పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా మెట్రో సేవలను మెరుగుపరచడమే ఈ నిర్ణయం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం. ప్రభుత్వం నేరుగా నిర్వహణ బాధ్యతలు చేపట్టడం వల్ల భవిష్యత్తులో టిక్కెట్ ధరల నియంత్రణ, మెరుగైన సౌకర్యాలు , కొత్త మార్గాల అనుసంధానం మరింత సులభతరం కానుంది. కేంద్ర ప్రభుత్వం నుంచి ఫేజ్-2 విస్తరణకు త్వరితగతిన ఆమోదం పొందేందుకు కూడా ఈ నిర్ణయం ఎంతగానో దోహదపడుతుందని సీఎం రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. మొత్తానికి, మెట్రో రైలుపై ప్రభుత్వ పెత్తనం పెరగడం వల్ల సామాన్య ప్రయాణికులకు మెరుగైన సేవలు అందుతాయని, నగరం ప్రపంచ పటంలో ఒక అత్యాధునిక రవాణా వ్యవస్థ కలిగిన మెట్రోపాలిటన్‌గా నిలుస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అయితే అసెంబ్లీలో తీర్మానాలను ఏకపక్షంగా ఆమోదించడం సరికాదని ఎమ్మెల్యే హరీష్‌రావు పేర్కొన్నారు. మెట్రో తీర్మానంపై సభలో చర్చించలేదని అన్నారు. మెట్రో తీర్మాన ఆమోదం ఏకగ్రీవం కాదు.. ఏకపక్షం అంటూ మండిపడ్డారు. నష్టాలతో సతమతమవుతున్నామని, మెట్రో రైలు నిర్వహణ నుంచి తప్పుకొంటామని నాలుగైదేళ్లుగా ఎల్అండ్‌టీ సంస్థ చెబుతోంది. ఇదే విషయాన్ని గత సెప్టెంబరులో రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకెళ్లింది. సుదీర్ఘ చర్చల తర్వాత ఎల్అండ్‌టీ వివిధ బ్యాంకుల నుంచి తీసుకున్న రూ.13 వేల కోట్ల రుణంతో పాటు సంస్థ ఈక్విటీ వాటా రూ.2 వేల కోట్లను చెల్లించేందుకు ప్రభుత్వం అంగీకరించింది. ఎల్అండ్‌టీ నుంచి మెట్రో రైలును టేకోవర్ చేసిన తర్వాత ఎలాంటి మార్పులు లేకుండానే ప్రభుత్వం కార్యకలాపాలను నిర్వహించనుంది. మెట్రో తీర్మానంపై సభలో చర్చించలేదని హరీష్ రావు అన్నారు. మెట్రో తీర్మాన ఆమోదం ఏకగ్రీవం కాదు.. ఏకపక్షం అంటూ మండిపడ్డారు.

## పోలీస్ శాఖపై తీవ్ర నిర్లక్ష్యం

పథకాన్ని ఒక లక్షకు మాత్రమే పరిమితం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసు శాఖలో ప్రమోషన్లను పక్కనబెట్టారని హరీశ్‌రావు తెలిపారు. పోలీసులకు ఈహెచ్‌ఎస్‌ను ఇంప్లిమెంట్ చేస్తలేరని పేర్కొన్నారు. 2024 తర్వాత ఇప్పటివరకు పోలీస్ రిక్రూట్‌మెంట్ చేపట్టలేదని అన్నారు. అభ్యర్థులు నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. గత సంవత్సరం కంటే 400 కోట్ల బ్జడెట్‌ను ఎం దుకు తగ్గించారని హరీశ్‌రావు ప్రశ్నించారు. పెంచాల్సిన బ్జడెట్ ఎందుకు తగ్గిందని నిలదీశారు. మా ప్రశ్నలకు మంత్రి నుంచి ఎలాంటి అస్యూరెన్స్ లేదని మండిపడ్డారు. అలాగే ఆర్టీసీ ఉద్యోగులకు , కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని హరీశ్‌రావు అన్నారు. పోలీసుల టీఏలు, డీఏలు, సరెండర్ లీవులు విడుదల చేయనందుకు నిరసనగా, పోలీసుల ఆరోగ్య భద్రతా పథకంపై భరోసా ఇవ్వనందుకు నిరసనగా, పోలీసు శాఖలో ఉన్న 17వేల ఖాళీల భర్తీపై సమాధానం చెప్పనందుకు నిరసనగా, పోలీసులకు కొత్త వాహనాల విషయంలో సమాధానం చెప్పనందుకు నిరసనగా, బీసీల ఆత్మగౌరవ విషయంలో స్పష్టత ఇవ్వనందుకు నిరసనగా, బీసీ సబ్ ఎ÷-లాన్ నిదుల కేటాయింపుపై వైఖరి చెప్పనందుకు నిరసనగా, ప్రభుత్వ ఉద్యోగులుగా ఆర్టీసీ ఉద్యోగుల అపాయింటెడ్ డేట్ చెప్పనందుకు నిరసనగా వాకౌట్ చేస్తున్నామని ప్రకటించారు.

## మంత్రి కంపెనీ అక్రమాలను పట్టించుకోరా

జరిపించండి' అంటూ హరీశ్ రావు పట్టుబట్టారు. హరీశ్ రావు వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్ బాబు సీరియస్ అయ్యారు. హరీశ్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలన్నారు. 'విచారణ కోరారు... జరిపిస్తామని అన్నాం.. ఇంకా ఏంటి. మంత్రి పేరు ఎలా తీసుకుంటారు. హరీశ్ రావు చేసిన ఆరోపణలు వెనక్కి తీసుకోవాలి. మంత్రి ఎందుకు రాజీనామా చేయాలి. అడ్డగోలు ఆరోపణలు సరికాదు. హరీశ్ మాటలు రికార్డ్ నుంచి తొలగించాలి' అని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. హరీష్ రావు అసలు ఉద్దేశం ఏంటో చెప్పాలని మంత్రి సీతక్క అన్నారు. కేసీఆర్ హయాంలో 40 క్రషర్లకు పర్మిషన్ ఇచ్చారని గుర్తుచేశారు. కావాలని మంత్రి పొంగులేటిని టార్గెట్ చేస్తున్నారని మండిపడ్డారు. ఉద్దేశపూర్వకంగా మంత్రుల పేర్లు తీస్తున్నారన్నారు. పదేళ్ల అక్రమాలపై విచారణ చేయాలని మంత్రి సీతక్క అన్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ.. పదేళ్లు జరిగిన మైనింగ్‌పై విచారణ జరిపిద్దామన్నారు. పదేళ్ల అడ్డగోలుగా ఇసుక దోపిడి చేశారని ఆరోపించారు. తప్పు చేసిన వారిపై తప్పకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. హరీశ్ రావు కోరినట్లు హౌస్ కమిటీ అడగడం సరికాదని.. విచారణ జరిపి తామే చర్యలు తీసుకుంటామని మంత్రి వివేక్ స్పష్టం చేశారు. సాండ్ మాఫియాలో దళితులను కొట్టినప్పుడు ఎందుకు హౌస్ కమిటీ వేయలేదని వివేక్ ప్రశ్నించారు.వెంటనే మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. క్రషన్ కంపెనీకి సంబంధించి చర్యలు తీసుకుంటామని మంత్రి చెప్పారని.. కానీ బీఆర్ఎస్ వెనక్కి పోతోందన్నారు. మంత్రి శ్రీనివాస్ రెడ్డిపై వ్యక్తిగతంగా మాట్లాడుతు న్నారని మండిపడ్డారు. ఆ కంపెనీలో మంత్రి డైరెక్టర్ కాదని.. చైర్మన్ కాదని.. ఆ కంపెనీతో మంత్రికి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. వారి కుటుంబ సభ్యులకు వ్యాపారం ఉంటే తప్పా అని ప్రశ్నిస్తూ.. ఆ కంపెనీ తప్పు చేస్తే చర్యలు తీసుకుంటామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఈ క్రమంలో మాజీ మంత్రి హరీశ్ రావు సభలో సంచలన కామెంట్స్ చేశారు. తన వ్యాఖ్యలు తప్పయితే ఉరిశిక్ష వేయాలని సవాల్ విసిరారు. వ్యాపారం చేయడం తప్పు కాదని... కానీ మైనింగ్ లైసెన్స్ లేకుండా క్రషర్ నడపడం తప్పన్నారు. క్రషర్‌కు రాష్ట్ర పొల్యూషన్ బోర్డు అనుమతి ఇవ్వాలని.. కేంద్ర పర్యావరణ అనుమతులు అవసరం లేదని హరీశ్ వెల్లడించారు. వెంటనే ప్యానెల్ స్పీకర్ బాలు నాయక్ స్పందిస్తూ.. 'హరీష్ రావు మీ వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి' అని కోరారు. వెంటనే హరీశ్ రావు మైక్ కట్ చేసిన స్పీకర్.. బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌కు మాట్లాడే అవకాశం ఇచ్చారు. ఈ క్రమంలో పాల్వాయి హరీశ్ మాట్లాడుతుండగా సభలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నినాదాలు చేశారు. మైనింగ్ అక్రమాలపై హౌస్ కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. ఈ చర్చతో అసెంబ్లీలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# చిన్నారులకు పౌష్టికాహారం తొలిముద్ద

- కాన్ని ప్రారంభించిన సిఎం రేవంత్ రెడ్డి
- అంగన్‌వాడీలకు సొంత భవనాలు నిర్మిస్తామని హామీ
- అంగన్‌వాడీలకు సెల్‌ఫోన్లు అందజేత





**హైదరాబాద్, మార్చి 28:** దేశంలో ప్రస్తుతం ఆహారభద్రత ఉంది కానీ, పౌష్టికాహారం అందట్లేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శాసనసభ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిన్నారులకు బ్రేక్‌ఫాస్ట్ పథకం కింద 'తొలిముద్ద' కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. రెడీ టూ కుక్ ఫుడ్ ఉప్మా, కిచిడీ మిక్స్ ను బ్రేక్ ఫాస్ట్‌గా అందించనుంది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్ అమలు చేయడం వెనుక సహేతుక కారణం ఉందన్నారు. బిడ్డ కడుపులో ఉన్నప్పటి నుంచే తల్లికి పౌష్టికాహారం అందిస్తున్నాం. పిల్లలకు పౌష్టికాహారం అందితేనే మాన సిక ఎదుగుదల ఉంటుందన్నారు. అంగన్వాడీ సిబ్బందిని ప్రభుత్వం కుటుంబసభ్యుల్లా భావిస్తోంది. వారి సమస్యలపై ఎప్పటికప్పుడు చర్చిస్తున్నాం. అంగన్వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో ఉండటానికి వీల్లేదు. సొంత భవనాలు నిర్మించే చర్యలు చేపట్టాం. సమతులాహారం లేకపోవడం వల్లే ఎక్కువ సమస్యలు వస్తున్నాయని సీఎం అన్నారు. గతంలో దేశంలో నిరక్షరాస్యతను తగ్గించేందుకు, వ్యవసాయ అభివృద్ధికి తొలి ప్రధాని నెహ్రూ ఎడ్యుకేషన్, ఇరిగేషన్‌కు ప్రాధాన్యత ఇచ్చారన్నారు. దేశంలో ప్రస్తుతం ఆహార భద్రతఉంది.. కానీ పౌష్టికాహారం అందడం లేదు. అందుకే ప్రభుత్వం బిడ్డ కడుపులో ఉన్నప్పటి నుంచే తల్లికి పౌష్టిక ఆహారం అందిస్తోంది. అందుకే తాజాగా బ్రేక్ ఫాస్ట్ స్కీంను కూడా ప్రారభించాము. ప్రభుత్వం ఎంత మంచి ప్రణాళికలు చేసినా.. అమలు చేయాల్సింది అంగన్వాడీ టీచర్లు మాత్రమే. అందుకే ఈ ప్రభుత్వం మీపై గురుతర బాధ్యత పెట్టిందని రేవంత్ రెడ్డి అన్నారు. సందర్భంగా అంగన్‌వాడీ సిబ్బందికి మొబైల్ ఫోన్లు సీఎం రేవంత్ రెడ్డి పంపిణీ చేశారు. అంగన్వాడీ భవనాలు నిర్మించేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఏ మాత్రం ఆర్థిక వెసులుబాటు కలిగినా ముందుగా మీ సమస్యలనే పరిష్కరిస్తామని అంగన్వాడీలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సీతక్క, కొండా సురేఖ, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫహీం, చైల్డ్ వెల్ఫేర్ కమిషన్ చైర్మన్ సీతా దయాకర్‌రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణలో క్రీడా స్ఫూర్తికి చర్యలు

- గత పదేళ్లలో క్రీడలను పట్టించుకోని ప్రభుత్వం
- ఎల్బీ స్టేడియంలో ఎమ్మెల్యేల క్రీడలను ప్రారంభించిన సిఎం రేవంత్ రెడ్డి..





**హైదరాబాద్, మార్చి 28:** ఎల్బీ స్టేడియంలో రాష్ట్ర ప్రజాప్రతినిధుల స్పోర్ట్స్, కల్చరల్ మీట్‌నుతెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి.. ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాప్రతినిధులు మంచి క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని కోరారు. తమ కేబినెట్‌లోనూ మంచి క్రీడాకారులు ఉన్నారన్నారు. ప్రజా జీవితంలో ఉన్నవారికి క్రీడలు ఓ ఉపశమనం అని సీఎం చెప్పుకొచ్చారు. తెలంగాణ ఒకప్పుడు క్రీడల రాజధానిగా ఉండేది. కానీ ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత క్రీడా స్ఫూర్తి కనుమరుగైందన్నారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. 'యువతను డ్రగ్స్‌కు దూరంగా ఉంచేందుకు యత్నిస్తున్నాం. ఫామ్‌హౌస్‌లు, పబ్బులు వంటివాటికి యువత దూరంగా ఉండాలి. బీఆర్ఎస్ ఆలోచనలు ఫామ్‌హౌస్‌లు, పబ్బుల్లో పార్టీలు, విందులే' అని ప్రతిపక్ష పార్టీపై విమర్శలు గుప్పించారు రేవంత్. ఎల్బీ స్టేడియాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయడం సహా రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహిస్తున్నామని ఆయన అన్నారు. విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి నింపుతున్నామన్న ఆయన.. వారు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని కోరారు. 'స్పోర్ట్స్, కల్చరల్ మీట్-2026' పేరిట నిర్వహిస్తున్న ఈ పోటీలకు సీఎం రేవంత్‌రెడ్డి, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ ప్రసాద్‌కుమార్, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, సలహాదారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఎమ్మెల్యేలతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి ఫుట్‌బాల్ ఆడారు. లెమన్ అండ్ స్పూన్ పోటీలో మంత్రి కొండా సురేఖ మొదటి బహుమతి గెలుచుకోగా.. ఎమ్మెల్యేలు యశస్విని రెడ్డి, రాగమయి రెండు, మూడు స్థానాల్లో నిలిచారు. క్రీడా పోటీల ప్రారంభం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. నిత్యం రాజకీయాల్లో మునిగి తేలుతూ, నిరంతరం సమస్యల పరిష్కారం కోసం విరామం లేకుండా పని చేసేవారికి ఇది అద్భుత అవకాశం అన్నారు. ఇక్కడ అద్భుతంగా ఆడలేకపోవచ్చు గానీ, క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించేందుకు ఎల్బీ స్టేడియం వేదిక అవుతుందన్నారు. ఈ మైదానంలో శిక్షణ పొందిన వారు మంత్రివర్గంలో ఉన్నారు. క్రికెట్‌లో దేశానికి వన్నె తెచ్చిన అజారుద్దీన్ మంత్రివర్గ సభ్యుడిగా ఉన్నారు. రంజీ క్రికెట్ ఆడిన వాకిటి శ్రీహరి క్రీడా శాఖ మంత్రిగా ఉన్నారు. ఒకప్పుడు క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఉండేది. కానీ, తెలంగాణ ఏర్పడిన తర్వాత క్రీడా స్ఫూర్తి కరవైంది. అందుకే ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్పోర్ట్స్ పాలసీని తీసుకొచ్చాం. మట్టిలో మాణిక్యాలను వెలికి తీయాలని సీఎం కప్ పోటీలను నిర్వహించాం అన్నారు. క్రీడాకారులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తోంది. చదువుతోపాటు క్రీడల్లో ఆసక్తి పెంచుకోవాలని విద్యార్థులకు విజ్ఞప్తి చేస్తున్నా. క్రీడా స్ఫూర్తిని నింపేందుకే ఫుట్‌బాల్ దిగ్గజం మెస్సీని హైదరాబాద్ తీసుకొచ్చాం అని అన్నారు. దీనిపై ప్రతిపక్ష నాయకులు వివాదం సృష్టించే ప్రయత్నం చేశారు. మెస్సీ ఇక్కడికి వస్తే.. హైదరాబాద్ ఖ్యాతి ప్రపంచానికి తెలిసింది. ఎల్బీ స్టేడియం రాజకీయ కార్యకలాపాలకే పరిమితమైంది. దీనిని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. గచ్చిబౌలి స్టేడియంను ప్రపంచ క్రీడా పోటీలు నిర్వహించేలా అభివృద్ధి చేయబోతున్నాం. బేగంపేట హాకీ క్రీడా మైదానాన్ని ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంది. ఫుట్‌బాల్‌లో గతంలో దేశానికి మెడల్స్ తెచ్చిన వారిలో నలుగురు మన ప్రాంతానికి చెందినవారున్నారు. మళ్లీ ఆ స్థాయి క్రీడాకారులను తయారు చేయాలని సంకల్పించాం అని రేవంత్‌రెడ్డి అన్నారు.

## అంతర్జాతీయ విమానాశ్రయం

ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో ఆందోళనకు గురయ్యారు. ఆయన రాకపోగా.. నన్నుకూడా రావొద్దని చెప్పారు. 'మోదీజీ నోయిడా వెళ్లొద్దు. మీరు ఇటీవలే ప్రధాని అయ్యారు' అని చెప్పుకొచ్చారు. నేను వెంటనే 'ఆ ప్రాంత ప్రజల ఆశీర్వాదం కోసం వెళ్తాను. అది సుదీర్ఘకాలం దేశానికి సేవ చేసే అవకాశాన్ని ఇస్తుంది' అని నాడు బదులిచ్చాను. అసలు ఈ నమ్మకానికి 1988 జూన్‌లో పునాది పడింది. అప్పుడు వీర్ బహదూర్ సింగ్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆయన నోయిడా వెళ్లి వచ్చిన కొన్ని రోజులకే సీఎం పదవిని కోల్పోవాల్సి వచ్చింది. ఆ తర్వాత మరికొందరు సీఎంలకు అలాంటి పరిస్థితే ఎదురైంది. 1989లో ఎన్‌డీ తివారీ, 1995లో ములాయం సింగ్ యాదవ్, 1997లో మాయావతి, 1999లో కల్యాణ్ సింగ్ కూడా ఆ నగర పర్యటన తర్వాతే సీఎం కుర్చీకి దూరమయ్యారు. ఈ నోయిడాను తప్పించుకోవడానికి నేతలు చిత్రవిచిత్రమైన కారణాలు వెతుక్కునేవారు. ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన రాజ్‌నాథ్ సింగ్ కూడా నోయిడా భయాన్ని విస్మరించలేకపోయారు. నోయిడా-దిల్లీని అనుసంధానించే డీఎన్‌డీ రైల్వేను నోయిడా నుంచి కాకుండా దిల్లీ వైపు నుంచి ప్రారంభించడం గమనార్హం అన్నారు. ఇక, 2013లో ఆ నగరంలో జరిగిన ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్ సమిట్‌కు నాటి ముఖ్యమంత్రి అఖిలేశ్ యాదవ్ హాజరుకాలేదు. అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఆ సమిట్‌కు చీఫ్‌గెస్ట్ అయినా కూడా యాదవ్ రాకపోవడం గమనార్హం. దాద్రి మూక దాడి బాధిత కుటుంబాన్ని నోయిడా వెళ్లి కలవలేక.. లఖ్‌నవూకే రప్పించుకున్నారాయన. అయితే యోగి ఆదిత్యనాథ్ మాత్రం నోయిడా మూఢనమ్మకాన్ని పట్టించుకోలేదు. ఆయన 2017లో తొలిసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత పలుమార్లు ఆ నగరంలో పర్యటిం చారు. ఆ తర్వాత 2022లో రెండోసారి సీఎంగా గెలిచారు. 20 27లో మరో దఫా ఎన్నికలకు వెళ్లనున్నారు. ఇకపోతే పశ్చిమాసి యాలో యుద్ధం కారణంగా ఎదురవుతోన్న సవాళ్లను భారత్ పూర్తి శక్తితో ఎదుర్కొంటోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. పశ్చిమాసియాలోని పరిస్థితిని ప్రపంచమంతా గమనిస్తోందని మోదీ అన్నారు. అక్కడ గత నెల రోజులుగా భీకర పోరు కొనసాగుతోం దన్నారు. ఈ సంఘర్షణ కారణంగా.. ఆహారం, ఇంధనం, గ్యాస్ సరఫరాపై తీవ్ర ప్రభావం పడిందని ఆందోళన వ్యక్తంచేశారు. అనేక దేశాల్లో నిత్యావసర సరకుల కొరత ఏర్పడిందన్నారు. ప్రతి దేశం ఈ సంక్షోభాన్ని అధిగమించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోంద ని తెలిపారు. దీనినుంచి దేశాన్ని రక్షించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రజలు, రైతులపై యుద్ధ భారం పడకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. సంక్షోభ సమయంలో కూడా ఎలాంటి అంతరాయం లేకుండా దేశంలో అభివృద్ధి కొనసాగుతోందన్నారు. ఇక, ఇలాంటి సమయంలో ప్రజలు ఐక్యతతో ఉండాలని, ప్రశాంతతను పాటించాలని మోదీ పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతోన్న ఇంధన సంక్షోభాన్ని ప్రస్తావిస్తూ.. ఈ విషయంపై ప్రజలను భయాందోళ నకు గురిచేసే తప్పుడు ప్రచారాలు చేయొద్దని రాజకీయ పార్టీలను కోరారు. తమ ప్రభుత్వ విధానాలు.. దేశం, ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగానే ఉంటాయన్నారు. నోయిడాలోని జేవర్ ప్రాంతంలో పీపీపీ పద్ధతిలో రూ.11,200 కోట్లతో ఈ విమానాశ్రయాన్ని నిర్మిస్తున్నారు.

# బిఆర్ఎస్ ఆడే పోటీలను నిర్వహించలేం

- మత్తు వదిలించుకోవడానికే మైదానానికి రమ్మన్నాం
- వారు ఆడలేమంటే..వారి ఆటలు పెట్టలేం కదా
- క్రీడాపోటీల్లో పాల్గొనడం లేదన్న కెటిఆర్ వ్యాఖ్యలపై వాకిటి కౌంటర్

**హైదరాబాద్, మార్చి 28:** తెలంగాణ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల క్రీడా పోటీల్లో తాము పాల్గొనబోమంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి వాకిటి శ్రీహరి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. మత్తు వదిలించుకోవడానికే మైదానంలోకి రమ్మంటున్నామని ఎద్దేవా చేశారు. మైదానంలోకి తాము రామంటూ కేటీఆర్ అంటుంటే ఏం చేయగలమని అన్నారు. 'మావి వేరే గేమ్స్, కేటీఆర్‌వి మరో రకమైన గేమ్స్' అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. బీఆర్ఎస్ వాళ్లు ఆడే గేమ్స్ పెట్టడం సాధ్యం కాదు కదా? అంటూ మంత్రి వాకిటి శ్రీహరి చురకలు అంటించారు . తాము ఫిట్ తెలంగాణ కోసం ప్రయత్నం చేస్తున్నామని.. ఆరోగ్య తెలంగాణ ఉండాలని సీఎం ఆలోచన చేస్తున్నారని మంత్రి తెలిపారు. ప్రజాప్రతినిధులు క్రీడలు ఆడడం వల్ల విద్యార్థులకు మార్గదర్శకంగా ఉంటుందని ఆయన తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలతో పిల్లలకు డ్రగ్స్ వంటి ఆలోచనలు రాకుండా ఆటల వైపు మళ్లుతారని వాకిటి పేర్కొన్నారు. కాగా, నేటి నుంచి రెండ్రోజులపాటు జరిగే లెజిస్లేచర్ స్పోర్ట్స్ మీట్-2026లో తమ పార్టీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు పాల్గొనరంటూ ఎమ్మెల్యే కేటీఆర్ ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రజా సమస్యలపై చర్చించకుండా క్రీడా పోటీలు అవసరమా? అంటూ ప్రశ్నించారు. శాసనసభ సమయం వృథా చేయడం తగదని.. కనీసం ఇంకో 10 రోజులు సమావేశాలను కొనసాగించాలని అన్నారు. దీనిపై మంత్రి వాకిటి శ్రీహరి స్పందిస్తూ పైవిధంగా కౌంటర్ ఇచ్చారు.

## వైభవంగా శ్రీసీతరామ పట్టాభిషేకం

### వేడుకలో పాల్గొన్న గవర్నర్ శుక్లా

**భద్రాచలం,మార్చి 28 :** భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి పట్టాభిషేక మహోత్సవం అంగరంగ వైభవంగా సాగింది. వేలాది మంది భక్తుల సమక్షంలో జయ జయ నీరాజనాల మధ్య దేవదేవుడికి అర్చకులు సమస్త నదీ జలాలతో అభిషేకం చేశారు. ఈ పుణ్య జలాన్ని భక్తులపై చిలకరించి సమస్త లోకాలు శుభాలతో వర్ధిల్లాలని ఆశీస్సులు పలికారు. గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఈ వేడుకకు హాజరై సీతారాముల వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే వెంకట్రావు దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు ఈ ఉత్సవాన్ని తిలకించారు.

## చలో హైదరాబాద్‌కు ఆశాల పిలుపు

### ఎక్కడిక్కడే పోలీసుల అరెస్ట్

**హైదరాబాద్, మార్చి 28:** చలో హైదరాబాద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసులు అరెస్టులకు పాల్పడ్డారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం నుంచి ఇందిరాపార్క్ వరకు శాంతియుత ర్యాలీ నిర్వహించేందుకు బీఆర్‌టీయూ నేతలు, ఆశావర్కర్లు ముందస్తుగా అనుమతులు తీసుకున్నారు. కానీ ర్యాలీకి పర్మిషన్ ఇచ్చినట్లే ఇచ్చి బీఆర్‌టీయూ ఆశావర్కర్లను అక్రమంగా అరెస్టు చేసారు.బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు యాదవ్; కార్యదర్శి మారయ్యను అర్ధరాత్రి పోలీసులు అరెస్టు చేశారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఆశావర్కర్లు ఎక్కడికక్కడ అరెస్టు చేసారు. పోలీసుల తీరుపై ఆశావర్కర్లు, బీఆర్‌టీయూ నేతలు మండిపడుతున్నారు. ధర్నాకు అనుమతులు ఇచ్చిన తర్వాత ఎందుకు అరెస్టు చేస్తున్నారని పోలీసులను నిలదీస్తున్నారు. ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు దక్కుతున్న గౌరవమిదేనా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేసి తీరుతామని స్పష్టం చేశారు.

## ఫుట్‌బాట్ క్రీడాకారిణి పట్ల అసభ్య ప్రవర్ధన

**హైదరాబాద్, మార్చి 28:** జాతీయ స్థాయిలో ఫుట్‌బాల్ ప్లేయర్‌గా గుర్తింపు తెచ్చుకున్న క్రీడాకారిణితో కొందరు వ్యక్తులు అసభ్యంగా ప్రవర్తించారు. కుక్క విషయంలో మొదలైన గోడవ చివరకు క్రీడాకారిణి కుటుంబానికి ప్రాణభయంగా మారింది. కొందరు మందుబాబులతో క్రీడాకారిణికి కుక్క విషయంలో గొడవ జరిగింది. దీంతో వారు ఆమెను వేధించడం ప్రారంభించారు. హయత్ నగర్ పరిధిలో నివసిస్తున్న ఆమె ఇంటిపై దాడి చేశారు. ఇంట్లోకి చొరబడి క్రీడాకారిణి, ఆమె చెల్లెల్లతో అసభ్యంగా ప్రవర్తించారు. రోజూ వారి ఫోటోలు తీసి వేధిస్తున్నారు. మందుబాబుల దాడిలో గాయపడిన క్రీడాకారిణి హాస్పిటల్‌లో చికిత్స తీసుకుంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో హయత్‌నగర్ పోలీసులు నిందితులపై పోక్సో కేసు నమోదు చేసి విచారణ ప్రారంభిచారు.



# భద్రాచలంలో గవర్నర్ దంపతులు

● **భద్రగిరి మార్ట్ ను ప్రారంభించిన శుక్లా**

**బలగం టీవి, భద్రాచలం**

భద్రాచలంలో అంగరంగ వైభవంగా శ్రీరాముని పట్టాభిషేక మహోత్స వాన్ని రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా దంపతులు తిలకించారు. బద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి పట్టాభిషేక మహోత్సవం శనివారం అంగరంగ వైభవంగా సాగింది. గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ఆయన సతీమణి జానకి శుక్లా ఈ వేడుకకు హాజరై సీతారాముల వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే వెంకట్రావు,గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం. దాన కిషోర్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు ఈ ఉత్సవాన్ని తిలకించారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి పట్టాభిషేక మహోత్సవంలో పాల్గొనేందుకు తొలిసారి వచ్చిన గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాకు ప్రజా ప్రతినిధులు , అధికారులు ఘన స్వాగతం పలికారు. బూర్గంపాడు మండలం సారపాకలోని ఐటీసీ హెలీప్యాడ్ వద్ద మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, భద్రాచలం ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు, కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్ రాజు శాలువా, పుష్పగుచ్చం అందజేసి గవర్నర్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గవర్నర్ ఐటిడిఎ ఆధ్వర్యంలో భద్రాచలంలో – భద్రగిరి మార్ట్ ను గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ప్రారంభించారు. మార్ట్ లో విక్రయానికి ఉంచిన గిరిజన ఉత్పత్తుల గురించి భద్రాచలం ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి బి రాహుల్, సహాయ ప్రాజెక్ట్ అధికారి డేవిడ్ లు గవర్నర్ కు వివరించారు. గిరిజన ఉత్పత్తులను పరిశీలించి, పలు ఉత్పత్తులను గవర్నర్ దంపతులు కొనుగోలు చేశారు.



# విజయవాడలో దారుణం

● **ఆటోలో ఎక్కిన యువతిపై డ్రైవర్ లైంగికదాడి**

**బలగం టీవి, విజయవాడ**

దేశవ్యాప్తంగా మహిళలపై దారుణాలు ఆగడం లేదు. ఎక్కడో ఒకచోట మృగాళ్లు కాచుకునే ఉంటున్నారు. ఏదో ఒక చోట వారిపై కామాంధులు లైంగిక దాడులకు పాల్పడుతూనే ఉన్నారు. చిన్న, పెద్ద, వృద్ధులు అనే తేడా లేకుండా రెచ్చిపోతున్నారు. ఒంటరిగా చిక్కితే పాపం.. అత్యాచారాలకు తెగపడుతున్నారు. తాజాగా అలాంటి ఘటనే ఒకటి విజయవాడలో జరిగింది. ఆటో ఎక్కిన యువతిపై డ్రైవర్ అత్యాచారానికి పాల్పడ్డాడు. యువతి వెళ్లాల్సిన ప్రాంతానికి కాకుండా బలవంతంగా కృష్ణలంక వైపునకు తీసుకెళ్లాడు కామాంధుడు. భయభ్రాంతులకు గురి చేసి ఎవరూ లేని ప్రదేశానికి లాక్కెళ్లాడు. అనంతరం యువతిపై లైంగికదాడికి ఒడికట్టాడు. ఆ తర్వాత ఆమెను అక్కడే వదిలిపెట్టి ఆటోతో సహా పరారయ్యాడు. ఏడుస్తూ ఇంటికి వెళ్లిన బాధితురాలు జరిగిన విషయం తల్లికి చెప్పింది. షాక్‌కు గురైన బాధిత కుటుంబం మాచవరం పోలీసులను ఆశ్రయించారు. తనపై జరిగిన లైంగిక దాడి గురించి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఆటో డ్రైవర్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. సీసీటీవీ కెమెరాలను పరిశీలిస్తున్నారు.

# ఇరాన్‌పై భూతల దాడులు చేయాల్సిన అవసరం

● **అనుకున్న సమయానికన్నా ముందే యుద్ధం ముగింపు**

● **అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో**



ప్యారిస్,మార్చి 28(ఆర్ఎన్ఎ): ఇరాన్‌పై అనుకున్న సమయం కంటే ముందే దాడులను ముగిస్తామని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో అన్నారు. మరికొన్ని వారాల్లో ఇరాన్ యుద్ధం ముగుస్తుందని తెలిపారు. ఇరాన్‌పై భూతల దాడులు చేయాల్సిన అవసరం లేకుండానే తమ లక్ష్యాలను సాధిస్తామని అన్నారు. తమ దాడులు మరో రెండు, మూడు వారాల్లో పూర్తవుతాయని, అప్పటికి టెహ్రాన్ పూర్తిగా బలహీనపడుతుందని పేర్కొన్నారు. ఫ్రాన్స్‌లో జీ-7 ప్రతినిధులతో సమావేశమైన అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో రుబియో మాట్లాడారు. 'హోర్ముజ్‌లో జరిగే చమురు రవాణాపై ఇరాన్ సుంకాలు విధించకుండా నిరోధించడమే మా తక్షణ కర్తవ్యం. ఆ సుంకాల వల్ల అనేక దేశాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. యుద్ధం ముగింపుపై చర్చల కోసం ఇరాన్ పాలకవర్గం మాకు సందేశాలు పంపింది. అయితే మేం ప్రతిపాదించిన శాంతి ప్రణాళికపై మాత్రం ఇప్పటివరకు స్పందించలేదు' అని రుబియో తెలిపారు. పశ్చిమాసియాలో అమెరికా తన సైనిక బలగాల మోహరింపును ఇటీవల భారీగా పెంచిన సంగతి తెలిసిందే. ఈ విషయంపై కూడా రుబియో మాట్లాడారు. 'ఇరాన్‌పై భూతల దాడులు చేయాలని మేం అనుకోవడం లేదు. కానీ, అత్యవసర పరిస్థితులు తలెత్తితే మాత్రం భూతల దాడులకు దిగక తప్పదు. అందుకే అమెరికా దళాలు ఇరాన్ చుట్టూ మోహరిస్తున్నాయి' అని రుబియో స్పష్టం చేశారు.



# విజయవాడలో ఐజెయూ ప్లీనరీ

**ప్రారంభించిన సిఎం చంద్రబాబు**

**బలగం టీవి, విజయవాడ**

విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహిస్తున్న ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయూ) 11వ ప్లీనరీ సమావేశాలను సీఎం చంద్రబాబు ప్రారంభించారు. ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, మంత్రులు పార్థసారథి, నిమ్మల రామానాయుడు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. మీడియాతో తనకు మంచి సంబంధం ఉందన్నారు. 1996లో ప్రెస్ అకాడమీ ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. ప్రస్తుత కాలంలో జర్నలిజం బాగా మారిపోయింది. రాజకీయపార్టీలకు మీడియా సంస్థలు ఉండటం ప్రమాదం. ఫేక్ న్యూస్ ప్రమోషన్ డేంజరస్ ట్రెండ్‌గా మారింది. అసలైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు ఇస్తాం అని అన్నారు. వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకుడు సుబ్బారావు మాట్లాడుతూ.. జర్నలిస్ట్ యాక్సిడెంట్ పాలసీని పునరుద్ధరించాలన్నారు. ఇళ్లస్థలాల అంశంపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. 15 రాష్ట్రాల్లో రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్ వస్తోందని, ఏపీలోనూ అవకాశం మేరకు నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కె. శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బెట్టింగ్ రాయుళ్లపై పోలీసుల ప్రత్యేక నిఘా




**బలగం టీవి, హైదరాబాద్**

క్రికెట్ అభిమానులను, యువతీయువతను ఉర్రూతలూగించే ఐపీఎల్ క్రికెట్ సీజన్ ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో నగరంలో బెట్టింగ్ రాయుళ్లు సైతం రెచ్చిపోయే ప్రమాదముంది. క్రికెట్ బెట్టింగ్‌ల పేరుతో యాప్‌లను తయారు చేసి భారీగా డబ్బులు వసూళ్లు చేసే అవకాశముంది. ఈ క్రమంలో అప్రమత్తమైన పోలీసులు బెట్టింగ్ రాయుళ్లపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేశారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక చర్యలు చేపట్టారు.

క్రికెట్ బెట్టింగ్‌లు కొత్త రూపం దాల్చాయి. యాప్‌లు పోయినా టెలిగ్రామ్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల వేదికగా కొత్త వెబ్‌సైట్లను సష్టించి మోసాలకు పాల్పడుతున్నారు. కేవలం ఆన్‌లైన్ మాత్రమే కాకుండా, నివాస గహాలు, ఫామ్ హౌస్‌లు, ఇతర రహస్య స్థావరాల్లో గుంపులుగా చేరి ఫోన్ల ద్వారా ఆఫ్‌లైన్ బెట్టింగ్‌లు నిర్వహించే అవకాశాలున్నాయి. ఇలాంటి వారిపై పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచారు.

తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే అత్యాశ చివరికి కన్నీళ్లే మిగిలిస్తుంది. పెట్టుబడులకు రెట్టింపు డబ్బులు ఇస్తామని బూకీలు నమ్మిస్తున్నారు. బాల్‌బాల్‌కు బెట్టింగ్... సిక్సర్, బౌండరీలకు ఇంతా అంటూ బెట్టింగ్‌లను పెట్టిస్తున్న బెట్టింగ్ రాయులు అమాయకుల జీవితాలతో ఆడుకుంటున్నారు. బెట్టింగ్‌లో గెలిచేది కేవలం నిర్వాహకులు అయినా, ఆడేవారు సర్వస్వం కోల్పోతున్నారు. ఒక్కసారి ఈ వ్యసనానికి బానిసలైతే వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ప్రతిసారీ క్రికెట్ సీజన్‌లో ఎంతోమంది బెట్టింగ్‌లు కాస్తూ అప్పుల్లో కూరుకుపోతున్నారు. ఇందులో యువతులు, ఉద్యోగస్తు, వ్యాపారులు సైతం తీవ్ర-నష్టాలకు గురై ఆత్మహత్యలకు సైతం పాల్పడుతున్నారు.

క్రికెట్‌ను ఒక క్రీడగా ఆస్వాదించాలి తప్ప జూదంగా మార్చుకోవద్దని హైదరాబాద్ సీపీ సజ్జనర్ తెలిపారు. క్రికెట్ క్రీడను జూదంగా మార్చి అమాయకుల జీవితాలతో ఆడుకునే వారిపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. గతంలో చేపట్టిన ప్రచారానికి ప్రజల నుంచి అద్భుతమైన మద్దతు లభించిందని, తద్వారా కేంద్ర ప్రభుత్వం వందలాది బెట్టింగ్ యాప్‌లను నిషేధించడమే కాకుండా కఠినమైన ఆన్‌లైన్ గేమింగ్ బిల్లును కూడా తీసుకువస్తోందని ఆయన గుర్తు చేశారు. బెట్టింగ్ రాయుళ్లపై పీడీ యాక్టు నమోదు చేస్తామన్నారు. నగరాన్ని, యువతను ఈ బెట్టింగ్ భూతం నుంచి కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, పరిసరాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా మిమ్మల్ని వేధిస్తున్నా వెంటనే డయల్ 100కు గానీ, హైదరాబాద్ పోలీస్ వాట్సాప్ నంబర్ 94906 16555 కు గానీ సమాచారం అందించాలని కోరారు.

# కాళేశ్వరం అవినీతికి కేసీఆర్ బాధ్యుడు

● **అవినీతిని పట్టుకోవడంలో సిఎం రేవంత్ విఫలం**

● **కవితకు ప్రజాదరణ ఉంటే ఆదరిస్తారు**

● **మీడియాతో కేంద్రమంత్రి బండి సంజయ్**

**బలగం టీవి, కరీంనగర్**



కాళేశ్వరం ప్రాజెక్ట్ వైఫల్యానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని బండి సంజయ్ స్పష్టం చేశారు. మరోసారి తెలంగాణ ప్రభుత్వం, మాజీ సీఎం కేసీఆర్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యవహారశైలి, కాళేశ్వరం ప్రాజెక్ట్ వైఫల్యం, కవిత కొత్త పార్టీ, తాజా రాజకీయ పరిణామాలపై బండి సంజయ్ తనదైన శైలిలో సంచలన వ్యాఖ్యలు చేశారు. తాజాగా కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..'కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు కేసీఆర్ అతిపెద్ద ఇంజనీర్. టోపి పెట్టుకొని ప్రాజెక్టును డిజైన్ చేసింది ఆయనే. ఈ ప్రాజెక్టు కుంగిపోవడానికి, ప్రజా ధనం వృథా కావడానికి కేసీఆర్ నిర్ణయాలే కారణం. ప్రజలు ప్రతి విషయాన్నీ గమనించి సరైన నిర్ణయం తీసుకుంటున్నారు' అని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై చర్యలు తీసుకోవడంలో అధికార ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఉపయోగిస్తున్న భాష తెలంగాణ సమాజం తలదించుకునేలా ఉంది. ప్రజలు సైతం ఆయన భాషపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి మరీ దిగజారిపోయి.. ప్రధాని నరేంద్ర మోదీపై విమర్శలు చేస్తున్నారు. ఇప్పటికైనా ఆయన వ్యవహార శైలి మార్చుకుంటే మంచిదని అన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డిని విమర్శించారు. ముఖ్యమంత్రికి ఎన్నికల ముందు గుడ్లు గుర్తుకు వస్తాయి. గాడిద గుడ్లు అంటారు. ఎన్నికలు అయిపోయాక తొండలు గుర్తుకు వస్తాయి. తొక్కుడు గుర్తుకు వస్తుందన్నారు. కాళేశ్వరం గురించి ప్రస్తావిస్తూ.. ఆ ప్రాజెక్టును డిజైన్ చేసింది కేసీఆర్ ప్రభుత్వమే అన్నారు.. కాళేశ్వరం కూలిపోవడానికి అప్పుడున్న బీఆర్ఎస్ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌తో కుమ్మక్కయ్యారని విమర్శించారు. రేవంత్‌రెడ్డి, కేసీఆర్‌లు కలిసే రాజకీయం చేస్తారని ఆరోపించారు.

'ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన స్థాయి మరిచి మాట్లాడుతున్నారు. రేవంత్ రెడ్డి తెలంగాణకి ముఖ్యమంత్రి.. ఉత్తరాది రాష్ట్రాల నాయకుడు కాదు. ముందు మీరు ప్రకటించిన మొదలు ఆరు గ్యారంటీలు అమలు చెయ్యాలి. కేంద్రం ఏమిస్తున్నదో తెలంగాణ ప్రజానీకానికి తెలుసు. తెలంగాణ రాష్ట్రం ఖజానా పరిస్థితి బాగాలేదు.' అని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కొత్త పార్టీ పెడతారనే ప్రచారంపై బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన మాట్లాడుతూ..'తెలంగాణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు ఇది సంకేతం. ప్రజాస్వామ్యంలో ఎవరైనా రాజకీయ పార్టీ స్థాపించే హక్కు కలిగి ఉంటారు. అది వారి వ్యక్తిగత, రాజకీయ స్వేచ్ఛకు సంబంధించింది. కవిత కొత్త పార్టీ పెట్టాలనే ఆలోచనను స్వాగతిస్తున్నాం' అని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యయుతంగా ఎవరైనా పార్టీ పెట్టుకోవచ్చు.. ప్రజలకు ఉపయోగ పడితే ఆ ఆ పార్టీలను వారు స్వాగతిస్తారన్నారు.




# మరోమారు పెరిగిన బంగారం ధరలు

**బలగం టీవి, న్యూఢిల్లీ**

పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో బంగారం, వెండి ధరల్లో అంచనాలకు అందని మార్పులు చోటుచేసుకుంటున్నాయి. గత రెండు రోజులుగా ధరల్లో ఓ మోస్తరు మార్పులు కనిపించినప్పటికీ నేడు అనూహ్యంగా భారీ స్థాయిలో ధరలు పెరిగాయి. భారత్‌లో 10 గ్రాముల మేలిమి బంగారం ధర సగటున రూ.2,500 మేర పెరిగింది. కిలో వెండి ధరలో రూ.5 వేల మేర పెరుగుదల కనిపించింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, నేడు (మార్చి 28) ఉదయం 10.00 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,48,090కు చేరుకుంది. నిన్నటి ముగింపుతో పోలిస్తే ధర రూ.2,510 మేర పెరిగింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర కూడా రూ.2,300ల మేర పెరిగి రూ.1,35,750కు చేరుకుంది. కిలో వెండి ధర నిన్నటితో పోలిస్తే రూ.5 వేల మేర ఎగబాకింది. ప్రస్తుతం రూ.2.5 లక్షల వద్ద కొనసాగుతోంది. ఇక అంతర్జాతీయ మార్కెట్‌లో ప్రస్తుతం ఔన్స్ 24 క్యారెట్ల పసిడి ధర 4,492 డాలర్ల వద్ద కదలాడుతోంది. ఔన్స్ వెండి ధర 69 డాలర్లుగా ఉంది.

# సజ్జల తీరుపై మండిపడ్డ లోకేశ్

● **ఆయన జ్ఞానం ఏపాటిదో తెలుసని ఎద్దేవా**

**బలగం టీవి, అమరావతి**



వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డిపై మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శనివారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మంత్రి మాట్లాడుతూ.. సజ్జల జ్ఞానం ఎంతవరకు ఉందో అందరికీ తెలుసని.. వైసీపీలో సజ్జల ఎవరు అని ప్రశ్నించారు. అమరావతిని ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా చట్టబద్ధత కల్పించాలని అసెంబ్లీలో తీర్మానంచేసినట్లు తెలిపారు. ఈరోజు రాత్రికి అసెంబ్లీ తీర్మానం ఢిల్లీకి వెళ్తుందన్నారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ఈ బిల్లు పెడతారని భావిస్తున్నట్లు చెప్పారు. ఏప్రిల్ 1వ తేదీన కేంద్ర కేబినెట్‌లో ఈ బిల్లును ఆమోదించే అవకాశం ఉందని.. ఏప్రిల్ 2వ తేదీన పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టనున్నట్లు మంత్రి తెలిపారు. పార్లమెంట్‌లో వైసీపీ వాళ్లు ఏం చేస్తారో చూడాలన్నారు మంత్రి. అసెంబ్లీలోనే బిల్లుకు వాళ్లు రావాల్సి ఉందని.. వాళ్లు రాకపోవడంతో అమరావతిపై వైసీపీకి ఎంత శ్రద్ధ ఉందో తెలుస్తుందన్నారు. అసెంబ్లీ జరుగుతుంటే సెక్యూరిటీ ఎంత ఉందో మీరే చూడండి. బ్లూ బుక్ ప్రకారం అందరూ ప్రోటోకాల్ ఇవ్వాల్సిందే. పాదయాత్రలో చంద్రబాబుకు సినిమా చూపిస్తామని జగన్ అన్నారు. ఆయన సినిమా ఏమిటో అందరికీ తెలుసు. ఆ సినిమా ఎలా ఆడిందో ప్రజలందరికీ తెలుసు. వైసీపీలో 11 మంది ఎమ్మెల్యేలు ఉన్నా వాళ్లు అసెంబ్లీకి రావడం లేదు. మేము మాత్రం 11 గంటలకు అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టాము. 11 గంటలకు ముహూర్తం చూసి మరి పెట్టాము' అని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమంలో ఎప్పుడూ ముందున్నా

● **గతంలో ఉమ్మడి ఎపిలో అనేక కార్యక్రమాలు చేపట్టా**

● **వారికి ప్రాధాన్యక్రమంలో భూములు ఇస్తాను**

● **సోషల్ మీడియా వ్యక్తిత్వ హననంపై ఆందోళన**

● **ఐజెయూ సమవేశంలో సిఎం చంద్రబాబు**

**బలగం టీవి, విజయవాడ**




జర్నలిస్టుల సంక్షేమానికి పాటుపడడంలో తానే ముందున్నానని, ఉమ్మడి ఎపిలో అయినా, విభజిత ఎపిలో అయినా అనేక సంక్షేమ చర్యలు చేపట్టామని సిఎం చంద్రబాబు అన్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ 11వ ప్లీనరీ సమావేశాల ప్రారంభ కార్యక్రమంలో ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి కాలంలో సోషల్ మీడియా ఓ పెద్ద సవాలుగా మారిందని అన్నారు. కొందరు వ్యక్తులు కేవలం అసభ్యకరమైన కంటెంట్‌ను ప్రచారం చేయడానికి, ఇతరుల వ్యక్తిత్వ హననం చేయడానికే సామాజిక మాధ్యమాలను వాడుతున్నారని మండిపడ్డారు. 'తప్పుడు ప్రచారాలతో ప్రజలను గందరగోళానికి గురిచేస్తున్నారు. ఇది దేశానికి చాలా ప్రమాదకరం. దీనిని ఎలా నియంత్రించాలో, ప్రజలను ఎలా చైతన్యపరచాలో మనమందరం ఆలోచించాలి. రాబోయే ఒకటి రెండేళ్లలో 3వ స్థానానికి, 2038 నాటికి 2వ స్థానానికి, 2047 లేదా 2050 నాటికి ప్రపంచంలోనే నంబర్ వన్ ఆర్థిక వ్యవస్థగా మన దేశం ఎదిగే అవకాశముందని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. ఇకపోతే గతంలో హైదరాబాద్‌లో ప్రెస్ క్లబ్‌లకు, జర్నలిస్టులకు విలువైన ప్రాంతాల్లో భూములిచ్చామన్నారు. అమరావతిలోనూ పాత్రికేయుల నివాసాల కోసం భూమి కేటాయించేందుకు సానుకూలంగా పరిశీలిస్తామని భరోసానిచ్చారు. మండల రిపోర్టర్లకు అక్రిడిటేషన్ సౌకర్యం కల్పించడం సహా జర్నలిస్ట్ సంక్షేమ నిధి ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రమాద బీమా సౌకర్యాన్ని పది లక్షల రూపాయలకు పెంచామని.. డెస్క్ జర్నలిస్టులకు, సబ్ ఎడిటర్లకూ అక్రిడిటేషన్, బస్సు ప్రయాణ రాయితీలు కల్పించామని చెప్పుకొచ్చారు. అమరావతిలో భూమి మానిటైజేషన్ ప్రాజెక్ట్ అయినప్పటికీ.. ఓ పద్ధతి ప్రకారం జర్నలిస్టుల సంక్షేమం కోసం నిర్ణయం తీసుకుంటాం. గతంలో కేవలం కమ్యూనిస్ట్ పార్టీలే తమ సిద్ధాంతాలను ప్రచారం చేసుకోవడానికి సొంత పత్రికలను కలిగిఉండేవి. కానీ.. నేడు రాజకీయ నాయకులే స్వయంగా మీడియా సంస్థలను నడుపుతున్నారు. ఇది ప్రజాస్వామ్యానికి చాలా ప్రమాదకరమైన ధోరణి. వృత్తిపరమైన మీడియా, రాజకీయ పార్టీల యాజమాన్యంలోని మీడియాల మధ్య స్పష్టమైన తేడా ఉండాలని నేను కోరుకుంటున్నానని చంద్రబాబు పేర్కొన్నారు. ఐదు దశాబ్దాలుగా తాను రాజకీయాల్లో ఉన్నానని ఈ సందర్భంగా స్మరించుకున్నారు చంద్రబాబు. కరెంటులేక పొలాలు ఎండిపోతున్నాయని తాను అసెంబ్లీని వాయిదావేసి మరీ క్షేత్రస్థాయికి వెళ్లిన రోజులు గుర్తున్నాయన్నారు. '90వ దశకం చివరలో నేను విద్యుత్ రంగంలో సంస్కరణలు ప్రవేశపెట్టాను. దేశం కోసం, రాష్ట్రం కోసం నేను విద్యుత్ తీసుకొచ్చినా.. దురదృష్టవశాత్తూ 2004లో అధికారాన్ని కోల్పోవాల్సి వచ్చింది. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన ఎప్పుడూ కలిసే సాగాలి. నేడు సమాజంలో విలువలు పడిపోవడం, సిద్ధాంతాలు మారిపోవడం ఆందోళన కలిగిస్తోంది. మా వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్‌టీ.రామారావును ఒకసారి 'మీరు కమ్యూనిజమా, సోషలిజమా లేక క్యాపిటలిజమా?' అని అడిగితే.. తానొక 'ఉత్తమ మానవతావాదిని' అని ఆయన సమాధానమిచ్చారు' అని ముఖ్యమంత్రి నాటి జ్ఞాపకాలను గురించి వివరించారు. హైదరాబాద్ అభివృద్ధి గురించి ఏపీ సీఎం మాట్లాడుతూ.. 'హైదరాబాద్‌ను అభివృద్ధి చేస్తామంటే నాడు అందరూ నవ్వుకున్నారు. కానీ పాతికేళ్ల తర్వాత నేడు తెలంగాణ తలసరి ఆదాయంలో అగ్రస్థానంలో ఉంది. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న గ్లోబల్ కాంపిటెన్సీ సెంటర్లలో 25 శాతం హైదరాబాద్‌కే వస్తున్నాయి. రాష్ట్ర విభజన కంటే కూడా 2019 నుంచి 2024 మధ్య జరిగిన విధ్వంసం వల్లే ఆంధ్రప్రదేశ్ ఎక్కువగా నష్టపోయింది. మళ్లీ మనం అశ్రద్ధ చేస్తే, సమస్యలు వస్తాయనే విషయం గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉంది. ప్రపంచంలో ఎక్కడా జరగని విధంగా మూడు రాజధానులని మాట్లాడారు. కొంతవరకు మీడియా అంతా కూడా దీనిని ఖండించారు, అయినా పట్టించుకోలేదని చంద్రబాబు చెప్పారు.

## పంచాయతీలు, మున్సిపాలిటీల అభివృద్ధికి

# ప్రభుత్వం నిధులు కేటాయిస్తలేదు..

- ఉపాధి హామీ పని దినాలు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం..
- ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండా మభ్యపెడుతుండ్రు..
- కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

పంచాయతీలు, మున్సిపాలిటీల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం తగిన నిధులు కేటాయించడం లేదని, కేంద్రంపై విమర్శలు చేయడం తప్ప రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిపై దృష్టి పెట్టడం లేదని,ఎరువుల సరఫరా విషయంలో కేంద్రం తగిన చర్యలు తీసుకుంటున్నప్పటికీ, వాటిని ప్రజలకు అందుబాటులో ఉంచడంలో రాష్ట్రం విఫలమవుతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు.శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి, ముస్తాబాద్ మండలాల్లో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పర్యటించి, పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. తంగళ్లపల్లి మండలం అంకిరెడ్డి పల్లె గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన రూ.25 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసి,అంకిరెడ్డిపల్లెలో ఛత్రపతి శివాజీ మహారాజ్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. ముస్తాబాద్ లో రూ.10 లక్షల





నిధులతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. శ్రీరామనవమి సందర్భంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న ఉత్సవాలు ధార్మిక చింతనతో కొనసాగుతున్నాయని, ఏ గ్రామం వెళ్లినా, ఏ ఆలయం వెళ్లినా శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ వేడుకలతో కళకళలాడుతున్న దృశ్యాలు కనిపించడం ఆనందంగా ఉందన్నారు.

తంగళ్లపల్లి మండలంలోని అంకిరెడ్డిపల్లె గ్రామంలో రూ.25 లక్షల నిధులతో అభివృద్ధి పనులకు, ముస్తాబాద్‌లో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద గత ఏడాది తన పార్లమెంట్ నియోజకవర్గంలో రూ.32.13 కోట్లు ఖర్చు చేసి రోడ్ల నిర్మాణం చేపట్టామని, ఇప్పటి వరకు మొత్తం రూ.700 కోట్లకు పైగా నిధులు వినియోగించినట్లు తెలిపారు. కేంద్ర బడ్జెట్‌లో జాతీయ ఉపాధి హామీ పథకం స్థానంలో తీసుకొచ్చిన కొత్త పథకానికి రూ.95,692 కోట్లను కేటాయించామని, గ్రామీణాభివృద్ధి శాఖ బడ్జెట్‌లో 40 శాతం నిధులు ఈ పథకానికే కేటాయించబడినయాని అన్నారు. తెలంగాణకు ఈ పథకం కింద రూ.3 వేల కోట్లకు పైగా నిధులు వచ్చే అవకాశం ఉందని, రాష్ట్రంలో సుమారు 32 లక్షల జాబ్ కార్డ్ హోల్డర్లు లబ్ధి పొందుతున్నారని అన్నారు. ముఖ్యంగా సిరిసిల్ల జిల్లాలో పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉందన్నారు. ఏటా 125 రోజులపాటు పని కల్పించాలనే లక్ష్యంతో కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం వీబీజీ రామ్ జీ పథకాన్ని తీసుకొచ్చినా, తెలంగాణలో ఆశించిన విధంగా పని దినాలు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమవుతోందని, జిల్లాలో 92 వేల జాబ్ కార్డులు ఉన్నప్పటికీ సగటున 50 రోజులకు లోపే పని కల్పిస్తున్నారని, కేవలం 6 వేల కుటుంబాలకు మాత్రమే 100 రోజుల పనిదినాలు అందుతున్నాయని అన్నారు.

ప్రతి ఒక్కరికి 125 రోజుల పని కల్పించేలా పథకాన్ని సమర్థంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ పథకానికి అయ్యే వ్యయంలో 60 శాతం నిధులను కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం తన వాటా 40 శాతం నిధులను ఆలస్యం చేయకుండా విడుదల చేయాలని అన్నారు .అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా సమస్యలను పక్కనపెట్టి అనవసర వ్యాఖ్యలు చేస్తున్నారని, ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. అలాగే కల్వకుంట్ల కవిత కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తూ, ప్రజాస్వామ్యంలో ఎవరికైనా పార్టీ స్థాపించే హక్కు ఉందని, ప్రజా సమస్యలపై పోరాడే పార్టీలకే భవిష్యత్తు ఉంటుందని అన్నారు.

# గౌడ సత్రం సేవలు తెలంగాణ రాష్ట్రానికి ఆదర్శం..

- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**బలగం టీవీ, వేములవాడ:**

వేములవాడలో పట్టణంలో నిర్వహిస్తున్న అఖిల భారత శ్రీ రాజరాజేశ్వరి రేణుక ఎల్లమ్మ గౌడ నిత్య అన్నదాన సత్రం సేవలు యావత్తు తెలంగాణ రాష్టానికి ఆదర్శమని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ అన్నారు. కల్మషం లేని మనసుతో చేస్తున్న ఈ సేవలను గౌడ కుల బాంధవులు విస్తృతంగా సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా శనివారం కరీంనగర్ పట్టణంలోని శ్రీ మహాశక్తి అమ్మవారి ఆలయంలో గౌడ సత్రం చైర్మన్ మహంకాళి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలోని గౌడ కులస్తుల అభ్యున్నతికి కట్టుబడి సినీ నటుడు డాక్టర్ సుమన్ సారథ్యంలో వేములవాడలో గౌడ సత్రం ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించేందుకు వచ్చే గౌడ భక్తులకు నిత్యం అన్నదాన సేవలు అందించే ఈ సత్రం భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలుస్తుందనీ పేర్కొన్నారు. తెలంగాణలో గౌడ సత్రం ద్వారా భక్తులకు నాణ్యమైన సేవలు అందిస్తూ ప్రత్యేక గుర్తింపు సాధించడం అభినందనీయమన్నారు. ఇంత గొప్ప సేవా కార్యక్రమానికి సినీ నటుడు సుమన్ గౌరవ అధ్యక్షుడిగా వ్యవహరిస్తూ చైర్మన్ మహంకాళి శ్రీనివాస్ గౌడ్ నాయకత్వంలో సత్రం సమర్థవంతంగా నడవడం గర్వకారణమని తెలిపారు. భవిష్యత్తులో ఈ సత్రానికి తనవంతు సహాయ సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు. చిన్న వయసులోనే గౌడ సమాజానికి విశేష సేవలు అందిస్తున్న మహంకాళి శ్రీనివాస్ గౌడ్‌ను కేంద్ర మంత్రి బండి సంజయ్



ప్రత్యేకంగా అభినందించారు. రానున్న రోజుల్లో ఈ సత్రం మరింత విస్తరించి మరెన్నో సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మేయర్ కోలగాని శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, వేములవాడ నియోజకవర్గం ఇంచార్జ్ చెన్నమనేని వికాస్ రావు, కాశీ పీఠాధిపతి శ్రీమాన్, బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు రేగుల మల్లికార్జున్, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కోల కృష్ణస్వామి, రాష్ట్ర నాయకులు దాది అశోక్, గౌడ సత్రం డైరెక్టర్లు సురగొని రాజు, భైరవుని దేవయ్య, అబ్బ గొని సురేష్, రావుల రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కుట్టు శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి..



**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో తంగళ్ళపల్లి మండలంలోని టెక్స్టైల్ పార్కులో జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన మహిళలకు కుట్టు శిక్షణ కొనసాగుతుండగా, కలెక్టర్ శనివారం పరిశీలించారు. కుట్టు శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు.

- కలెక్టర్ గరిమ అగ్రవాల్
- టెక్స్‌టైల్ పార్కులో కుట్టు శిక్షణ, యూనిఫాం క్లాత్ తయారీని పరిశీలించిన కలెక్టర్

కుట్టు శిక్షణ పొందుతున్న మహిళలతో మాట్లాడారు. ఎక్కడి నుంచి వచ్చారు? ఎన్ని రోజులుగా శిక్షణ పొందుతున్నారు? శిక్షణలో ఏ ఏ మెలుకువలు అందిస్తున్నారు అనే అంశాలపై కలెక్టర్ ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో అందించే శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి పొందాలని సూచించారు. శిక్షణలో అందించిన మెలకువలు యూనిఫాంలు, డ్రెస్సులు, ఇతర క్లాత్ ఉత్పత్తుల తయారీలో వినియోగించాలని పేర్కొన్నారు. ఆర్థికంగా రాణించి మిగతా వారికి ఆదర్శంగా నిలువాలని కలెక్టర్ ఆకాంక్షించారు. టెక్స్టైల్ పార్కులోని పలు యూనిట్లలో ప్రభుత్వ విద్యాలయాల విద్యార్థులకు అందించే స్కూల్ యూనిఫామ్ క్లాత్ మరమగ్గాలపై సిద్ధమవుతుండగా కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఉత్పత్తి ఎప్పటి వరకు పూర్తవుతుంది? ఎప్పటిలోగా సిద్ధం చేసి విద్యార్థులకు అందిస్తారని అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన లక్ష్యం పూర్తి చేయాలని, యూనిఫాంలు కుట్టించి విద్యార్థులకు అందించే ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఈ పరిశీలనలో చేనేత జౌళి శాఖ ఏడీ సంతోష్, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు, ఎంపీఓ మీర్జా, చేనేత జౌళి శాఖ అధికారి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ మడేలేశ్వర స్వామి--సీతాలమ్మ కల్యాణ మహోత్సవం

**బలగం టీవీ, గంభీరావుపేట:**

గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామంలో శ్రీ మడేలేశ్వర స్వామి -- సీతాలమ్మ కల్యాణ మహోత్సవం శనివారం రజక సంఘం ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.ఉదయం నుంచే ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించగా, అనంతరం మంగళ వాయిద్యాల నడుమ అర్చకుల మంత్రోచ్ఛారణల మధ్య సంప్రదాయ పద్ధతుల్లో స్వామి-అమ్మవార్ల కల్యాణం అత్యంత వైభోపేతంగావైభోపేతంగా నిర్వహించారు. కల్యాణ మహోత్సవం అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.




# డిమాండ్ బుక్స్‌లో అవుట్‌కమ్ బడ్జెట్ కాపీ

- ప్రభుత్వ నిర్లక్ష్యంపై జగదీష్ రెడ్డి ఆగ్రహం..

**బలగం టీవీ, హైదరాబాద్:**

డిమాండ్ బుక్స్ మరియు అవుట్‌కమ్ బడ్జెట్ పుస్తకాలను ఒకేలా కాపీ చేసి ముద్రించడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. డిమాండ్ బుక్స్‌లో అవుట్‌కమ్ బడ్జెట్ వివరాలనే ముద్రించడం ఎంతగానో ఆందోళన కలిగిస్తోందన్నారు. ప్రభుత్వం నడుస్తుందా లేక సర్కస్ జరుగుతోందా అన్న సందేహం కలుగుతోందని ఆయన వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఇంత ముఖ్యమైన ఆర్థిక పత్రాల విషయంలో అధికారుల బాధ్యతారాహిత్యం స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు.

ఆర్థిక మంత్రి సొంత వ్యవహారాల్లో బిజీగా ఉండి ఈ అంశాన్ని పట్టించుకోలేదేమో అన్న అనుమానం వ్యక్తం చేశారు. ఈ తప్పును వెంటనే సరిదిద్దుకుని, దీనికి బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అవుట్‌కమ్ బడ్జెట్ మరియు ఈ ఏడాది గ్రాంట్స్ బుక్ ఒకేలా ఉండటం వల్ల గతంలో సాధించిన ఫలితాలు, ప్రస్తుత సంవత్సరానికి సంబంధించిన ప్రణాళికలపై ప్రభుత్వానికి స్పష్టత లేకపోవడం బయటపడుతోందన్నారు. పవిత్రమైన అసెంబ్లీలో ప్రవేశపెట్టే బిల్లుల విషయంలో ఇలాంటి నిర్లక్ష్యం అసహనీయమని, ఇది సాధారణ పొరపాటు కాకుండా నేరంగా పరిగణించాల్సిన అంశమని అన్నారు. ఈ విషయాన్ని అసెంబ్లీలో



ప్రస్తావిస్తానని జగదీష్ రెడ్డి స్పష్టం చేశారు.



## ఆర్టీసీ సమస్యలపై మంత్రి పొన్నం సమీక్ష

- వేములవాడ కనెక్టివిటీపై విప్ ఆది శ్రీనివాస్ వినతి

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ కమిటీ హాల్ 1 లో ఆర్టీసీ సమస్యల పై మూడవ రోజు ఉమ్మడి కరీంనగర్ ఆదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం జిల్లాల ప్రజా ప్రతినిధులతో మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించిన ముఖాముఖి సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది.

దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ కి అన్ని జిల్లాల నుండి కనెక్టివిటీ పెంచేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు మంత్రి పొన్నం ప్రభాకర్ గారినీ కోరారు. వేములవాడ కి సిరిసిల్ల, కోరుట్ల, జగిత్యాల, మెట్ పల్లి డిపో లోనుండి బస్సుల సంఖ్య పెంచాలని సూచించారు. వేములవాడ పరిధిలోని బస్ స్టేషన్లు అభివృద్ధి చేయాలని కోరారు. కథలాపూర్ మండలం రాజారాం తండా, కథలాపూర్ కొనపూర్ వరకు, గంభీర్ పూర్ వరకు వస్తున్న బస్సులను మోత్కూరావు పేట, గోవిందారం వరకు సర్వీసులు పెంచాలని కోరారు. చందుర్తి నుండి మర్రిమడ్ల వరకు బస్సులు నడపాలని కోరారు. మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో వేములవాడ నుండి బాంబే కి ప్రారంభమైన బస్సుల వల్ల ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. మేడిపల్లి మండల కేంద్రంలో ఉన్న బస్ స్టేషన్ లో టాయిలెట్స్ నిర్మించాలని సూచించారు.

# వచ్చే నెల 7న కోడెల పంపిణీ.

- అందుబాటులో 300 కోడెలు
- కలెక్టర్ గరిమ అగ్రవాల్



**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

వచ్చే నెల (ఏప్రిల్)7వ తేదీన వేములవాడ పరిధి తిప్పాపూర్ లోని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి సంబంధించిన తిప్పాపూర్ లోని గోశాలలో కోడెలను పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ గరిమ అగ్రవాల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. వేములవాడ తిప్పాపూర్ గోశాలలోని మధ్యస్థం నుంచి పెద్దగా ఉన్న 300 కోడెలు మంగళవారం ఉదయం 07.00 గంటలకు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాతో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా, పరిసర జిల్లాల రైతులు అర్హులని స్పష్టం చేశారు. కోడెల కోసం 1.5 నుంచి 5 ఎకరాల వరకు సాగు భూమి ఉన్న సన్నకారు, చిన్నకారు రైతులు అర్హులని, వారు వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన రైతులు పట్టాదారు పాస్ బుక్, తమ సమీప మండల వ్యవసాయ అధికారి/ ఏఈఓ నుంచి ధ్రువపత్రం, ఆధార్ కార్డ్ మొదలగు సంబంధిత ధ్రువ పత్రాలతో ఈ వెబ్సైట్ https://rajannasircilla.telangana.gov.in/ లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారుఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న రైతులు దానికి సంబంధించిన పత్రాలతో వచ్చే నెల (ఏప్రిల్ ) 7వ తేదీన మంగళవారం ఉదయం 07.00 గంటలకు వేములవాడ పరిధిలోని తిప్పాపూర్ గోశాలకు కోడెల కోసం రావాలని తెలిపారు. అర్హులైన రైతులకు మాత్రమే జియో ట్యాగింగ్ కలిగి ఉన్న కోడెలను పంపిణీ చేయనున్నామని అన్నారు జియో ట్యాగింగ్ ఉన్న కోడెలు, వెబ్సైట్ లో రైతుల వివరాలు నమోదు చేయడంతో జీవాలు పక్కదారి పట్టే అవకాశం ఉండదని, భవిష్యత్తులో వాటి సంరక్షణను పరిశీలించవచ్చని అన్నారు.కోడెలను తీసుకువెళ్లే రైతులు వాటి సంరక్షణ బాధ్యతను సక్రమంగా పక్కాగా చూసుకోవాలని సూచించారు. పక్కదారి పట్టినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.




## అరెస్టులు, నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరు...

- ఆశ వర్కర్లను అక్రమ అరెస్టులు చేయడం అన్యాయం.
- ఆశ వర్కర్ల పట్ల ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలి..
- సీఐటీయూ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి కోడం రమణ

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిర్వహించనున్న "చలో హైదరాబాద్" ఇందిరాపార్క్ మహాధర్నాను భగ్నం చేయాలనే ఉద్దేశంతో జిల్లా వ్యాప్తంగా పోలీసులు ముందస్తు అరెస్టులు చేయడాన్ని సీఐటీయూ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి కోడం రమణ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా సిరిసిల్ల పట్టణంలోని సుందరయ్య నగర్, అంబేద్కర్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన ఆశా వర్కర్లను పోలీసులు అరెస్టు చేయగా, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోడం రమణ వారిని కలిసి పరామర్శించినారు.

అనంతరం సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోడం రమణ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల జరుగుతున్న ఈ సందర్భంగా ప్రభుత్వం ఎన్నికల ముందు కాంగ్రెస్ అధికారంలో కి వస్తే ఆశా వర్కర్ల కి నెలకి 18 వేల రూపాయల ఫిక్స్ వేతనాన్ని ఇస్తామని,పని భద్రత కల్పిస్తామని అనేక హామీలు ఇచ్చరు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 27 నెలలు అవుతున్న ఏ ఒక్క హామీని అమలు చేయలేదని ఆశాలకు రావలసిన పారితోషకాలు కూడా సకాలంలో ఇవ్వకుండా అన్యాయం చేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకవైపు ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి నిరసన , ధర్నా తెలియజేసే హక్కు కల్పిస్తున్నామని చెబుతూనే మరోవైపు శాంతియుతంగా తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నాకు వెళుతున్న ఆశా వర్కర్లను పోలీసుల చేత నిర్బంధించడం అన్యాయం అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వానికి ఆశ వర్కర్ల పైన చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీల కోసం బడ్జెట్ కేటాయించాలని లేకుంటే రానున్న రోజుల్లో పోరాటాలు, ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అరెస్ట్ అయిన వారిలో లావణ్య, చంద్రకళ, రజిత, నిర్మల, మమత, లక్ష్మి, గీత, స్వప్న, జ్యోతి, బాలలక్ష్మి, అనిత తదితరులు ఉన్నారు.



## నీలోజిపల్లిలో శ్రీ సీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహణ..

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం నీలోజిపల్లిలో శ్రీ సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా సీతారాముల ఉత్సవ విగ్రహాలను మేళతాళాల నడుమ, డప్పు చప్పుళ్ల మధ్య హనుమాన్ భక్తులతో కలిసి గ్రామంలోని రామాలయం కళ్యాణ వేదికకు ఘనంగా తీసుకువచ్చారు. తదనంతరం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమాన్ని తిలకించేందుకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనుముల భాస్కర్ దంపతులు, బీసీ సెల్ అధ్యక్షులు కూస రవీందర్ దంపతులతో పాటు గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు. భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి సేవలందించారు. కార్యక్రమం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్సై రమాకాంత్ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.



# బారాబంకిలో ఘోర హత్య కలకలం

● ఐస్‌క్రీమ్ విక్రేత తల నరికి ఇంటికి తీసుకెళ్లిన వ్యక్తి అరెస్ట్

**బలగం టీవీ, హైదరాబాద్**

ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని బారాబంకి జిల్లా పర్సావల్ గ్రామంలో దారుణ హత్య ఘటన చోటుచేసుకుంది. ఐస్‌క్రీమ్ విక్రేతను తల నరికి హత్య చేసిన నిందితుడు ఆ తలను ఇంటికి తీసుకెళ్లిన ఘటన తీవ్ర సంచలనం సృష్టించింది.

పోలీసుల వివరాల ప్రకారం... 25 ఏళ్ల బబ్లూ ప్రతిరోజు మాదిరిగానే తన గ్రామం నుంచి సుమారు 20 కిలోమీటర్ల దూరంలోని పర్సావల్ గ్రామానికి వచ్చి ఐస్‌క్రీమ్ విక్రయం చేస్తుండేవాడు. ఈ క్రమంలో స్థానికుడు శంకర్ యాదవ్‌తో ఐస్‌క్రీమ్ అమ్మకాలపై వాగ్వాదం చోటుచేసుకుంది. మాటామాటా పెరిగి గొడవకు దారితీసింది. ఆగ్రహానికి లోనైన శంకర్ యాదవ్ ఇంటికి వెళ్లి పదునైన ఆయుధం తీసుకొచ్చి, పట్టపగలు బబ్లూపై దాడి చేసి తలను నరికి హత్య చేశాడు. ఈ దృశ్యాన్ని చూసిన స్థానికులు భయంతో అక్కడి నుంచి పరుగులు తీశారు. హత్య అనంతరం నిందితుడు బబ్లూ తలను చేత్తో పట్టుకుని తన ఇంటికి తీసుకెళ్లి, పొయ్యి పక్కన ఉంచి వంట చేయడం ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. తలను కాల్చేందుకు ప్రయత్నించినట్లు అనుమానిస్తున్నారు.

సమాచారం అందుకున్న పోలీసులు జిల్లా ఎస్పీ అర్పిత్ విజయ్‌వర్గీయ నేతృత్వంలో ఘటనాస్థలానికి చేరుకుని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. హత్యకు ఉపయోగించిన ఆయుధంతో పాటు మృతుడి తలను స్వాధీనం చేసుకున్నారు. బబ్లూ మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించారు. మృతుడు బబ్లూ ముగ్గురు సోదరుల్లో పెద్దవాడిగా, కుటుంబానికి ఆధారంగా ఉన్నాడు. అతని మరణంతో భార్య, ఇద్దరు చిన్నపిల్లలు దిక్కులేనివారయ్యారు. కుటుంబ సభ్యుల రోదనలు హృదయ విదారకంగా మారాయి. నిందితుడి మానసిక స్థితి సరిగా లేకపోవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. చిన్న గొడవే దారుణ హత్యకు దారితీసిందని భావిస్తున్నారు. ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు కొనసాగుతోంది.



# అయోధ్య యజ్ఞశాలలో భారీ అగ్ని ప్రమాదం

● శ్రీరామనవమి వేడుకల్లో మంటలు... ఎకరం విస్తీర్ణంలో మండపం దగ్ధం

**బలగం టీవీ, లక్నో**

అయోధ్యలో శ్రీరామనవమి సందర్భంగా ఏర్పాటు చేసిన మహా యజ్ఞశాలలో శనివారం మధ్యాహ్నం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. సరయూ నది తీరంలోని జమ్తారా ఘాట్ వద్ద నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మీనారాయణ మహా యజ్ఞంలో ఈ ఘటన చోటుచేసుకుంది.

యజ్ఞశాలలో ఒక్కసారిగా మంటలు చెలరేగి, సుమారు ఒక ఎకరం విస్తీర్ణంలో వెదురు, గడ్డితో నిర్మించిన మండపం క్షణాల్లోనే అగ్నికి ఆహుతైంది. మంటలు వేగంగా వ్యాపించడంతో అక్కడున్న భక్తులు, నిర్వాహకులు భయాందోళనకు గురయ్యారు. ప్రమాద సమయంలో యూపీ రవాణా మంత్రి దయాశంకర్ సింగ్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు అక్కడే ఉన్నారు. అయితే అదృష్టవశాత్తు ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదు. అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అగ్ని ప్రమాదానికి గల కారణాలపై అధికారులు విచారణ చేపట్టారు.



# నేపాల్‌లో రాజకీయ కలకలం

● మాజీ ప్రధాని కేపీ శర్మ ఓలీ అరెస్ట్... ఖాట్మండూలో ఉద్రిక్తతలు

**బలగం టీవీ, హైదరాబాద్**

నేపాల్‌లో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. నూతన ప్రధాని బాలేంద్ర షా బాధ్యతలు చేపట్టిన వెంటనే విపక్ష నేతలపై చర్యలు ప్రారంభించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ క్రమంలో మాజీ ప్రధాని, ప్రధాన ప్రతిపక్ష నేత కేపీ శర్మ ఓలీని పోలీసులు శనివారం ఉదయం అరెస్ట్ చేశారు. గత ఏడాది సెప్టెంబర్‌లో జరిగిన 'జెన్–జీ' యువత ఉద్యమాన్ని అణచివేసిన ఘటనకు సంబంధించిన నరహత్య కేసులో భాగంగా ఓలీని అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. అదే కేసులో మాజీ హోంమంత్రి రమేశ్ లేఖక్‌ను కూడా భక్తపూర్ జిల్లాలోని నివాసం నుంచి పోలీసులు అరెస్ట్ చేశారు.

అరెస్ట్ అనంతరం ఓలీ అస్వస్థతకు గురికావడంతో ఖాట్మండూలోని ఓ మెడికల్ కాలేజీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఓలీ అరెస్ట్‌ను నిరసిస్తూ ఆయన నేతృత్వంలోని కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ నేపాల్ (యూఎంఎల్) కార్యకర్తలు ఖాట్మండూలో ఆందోళనలు చేపట్టారు. పలుచోట్ల టైర్లు కాల్చి నిరసనలు వ్యక్తం చేయగా, పోలీసులతో ఘర్షణలు చోటుచేసుకున్నాయి. శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన ప్రధాని బాలేంద్ర షా తన తొలి కేబినెట్ సమావేశంలోనే విచారణ కమిషన్ నివేదికను అమలు చేయాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలోనే అరెస్టులు జరిగాయి. అయితే ఈ చర్యలు కక్షపూరితమైనవని, చట్టవిరుద్ధమని యూఎంఎల్ పార్టీ తీవ్రంగా ఖండించింది. సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి నేతృత్వంలో ఉన్నతస్థాయి విచారణ కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసింది. ఓలీ అరెస్ట్‌పై నేపాల్ మాజీ అధ్యక్షురాలు బిద్యాదేవి భండారీ స్పందిస్తూ... దీనిని 'అవివేక నిర్ణయం'గా అభివర్ణించారు. సరైన న్యాయ ప్రక్రియ లేకుండా తీసుకున్న ఈ చర్య దేశంలో అస్థిరతకు దారితీయవచ్చని హెచ్చరించారు. నేపాల్‌లో ఈ పరిణామాలు రాజకీయంగా మరింత ఉద్రిక్తతలకు దారితీసే అవకాశముందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# 164 స్థానాల్లో డీఎంకే పోటీ

● మిత్రపక్షాలకు 70 స్థానాలు

**బలగం టీవీ, హైదరాబాద్**

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో శనివారం అధికార డీఎంకే ఎన్నికల్లో పోటీ చేయబోయే అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేసింది. తమిళనాడు అసెంబ్లీలోని మొత్తం 234 స్థానాలకు గాను 164 స్థానాల్లో డీఎంకే పోటీ చేయనున్నది. మిగతా 70 స్థానాలను మిత్రపక్షాలకు కేటాయించింది. ఈ మేరకు తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే చీఫ్ ఎం.కె స్టాలిన్ ప్రకటన చేశారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో 164 స్థానాల్లో తమ పార్టీ పోటీ చేస్తుందని ఆయన తెలిపారు. కాంగ్రెస్‌కు 28 సీట్లు, డీఎండీకేకు 10, వీసీకేకు 8 స్థానాలు, సీపీఐ(ఎం), సీపీఐ పార్టీలకు చెరో 5 సీట్లు, ఎండీఎంకేకు 4, మిగతా సీట్లను చిన్న పార్టీలకు కేటాయించినట్టు ఆయన వివరించారు.

# కాశ్మీరీ పండిట్ల భూముల పునరుద్ధరణ

● 3,729 కనాళ్ల భూమి తిరిగి స్వాధీనం

● సీఎం ఒమర్ అబ్దుల్లా



**బలగం టీవీ, హైదరాబాద్**

జమ్మూ కశ్మీర్‌లో కాశ్మీరీ పండిట్లకు చెందిన ఆక్రమిత భూములను ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకుంటున్నట్లు ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తెలిపారు. శనివారం అసెంబ్లీలో బీజేపీ ఎమ్మెల్యే యుధ్వీర్ సేథి అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఈ వివరాలు వెల్లడించారు. కశ్మీర్ లోయలో కాశ్మీరీ వలసదారులకు చెందిన మొత్తం 3,729 కనాళ్లు 4 మర్లాల భూమిని తిరిగి స్వాధీనం చేసి యజమానులకు అప్పగించినట్లు సీఎం పేర్కొన్నారు. 2024 నవంబర్ నుంచి ఇప్పటివరకు 844 కనాళ్లు 4 మర్లాల భూమిని పునరుద్ధరించినట్లు తెలిపారు.

1990లో ఉగ్రవాదం ఉధృతంగా ఉన్న సమయంలో కాశ్మీరీ పండిట్లు తమ నివాసాలను విడిచి వెళ్లాల్సి రావడంతో, వారి ఆస్తులు అక్రమంగా ఆక్రమించబడినట్లు ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలో "జమ్మూ కశ్మీర్ మైగ్రెంట్ ఇమ్మూవబుల్ ప్రాపర్టీ చట్టం" కింద భూముల పునరుద్ధరణ చర్యలు కొనసాగుతున్నాయి. షోపియన్ (283 కనాళ్లు), బరాముల్లా (225 కనాళ్లు), గందర్‌బల్ (146 కనాళ్లు) జిల్లాల్లో ఎక్కువ భూములు తిరిగి స్వాధీనం చేసుకోగా, అనంత్‌నాగ్, బండిపోరా, బడ్గాం, కుల్గాం, కుప్వారా, పుల్వామా, శ్రీనగర్ జిల్లాల్లో కూడా కొంత భూమి పునరుద్ధరించబడింది.

ఫిర్యాదుల పరిష్కారం కోసం ఆన్‌లైన్ పోర్టల్ ప్రారంభించగా, మొత్తం 10,173 దరఖాస్తులు అందాయి. వీటిలో 9,713 పరిష్కరించగా, 7,829 దరఖాస్తులు ఆమోదించబడ్డాయి. కేవలం 24 కేసులు మాత్రమే పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు. అక్రమ ఆక్రమణలపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయాలని, భూముల వివరాలను జియో–ట్యాగింగ్ చేయాలని, పారదర్శకంగా యజమానులకు అప్పగించాలని జిల్లా కలెక్టర్లకు సీఎం ఆదేశాలు ఇచ్చారు.వలస కుటుంబాల సంక్షేమం కోసం ప్రతి వ్యక్తికి నెలకు రూ.3,250 (కుటుంబానికి గరిష్ఠంగా రూ.13,000) ఆర్థిక సాయం డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ద్వారా అందజేస్తున్నట్లు తెలిపారు. ఉచిత రేషన్‌తో పాటు 5,248 ఇళ్ల నిర్మాణం పూర్తి కాగా, 6,000 ప్రభుత్వ ఉద్యోగాల్లో 5,896 నియామకాలు చేపట్టినట్లు వెల్లడించారు. వలస కుటుంబాల సమస్యల పరిష్కారం కోసం ఏప్రిల్ 1 నుంచి 28 వరకు జమ్మూలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు సీఎం ఒమర్ అబ్దుల్లా తెలిపారు.

# లక్షెట్టిపేట మున్సిపల్ బడ్జెట్‌కు ఆమోదం




● రూ. 25.74 కోట్ల అంచనాతో కౌన్సిల్ తీర్మానం

**బలగం టీవీ, లక్షెట్టిపేట**

లక్షెట్టిపేట మున్సిపాలిటీ 2026–27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌కు మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఆమోదం లభించింది. జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రయ్య, చైర్‌పర్సన్ దొంత అంజలి అధ్యక్షతన శనివారం జరిగిన సమావేశంలో సభ్యులు రూ. 25 కోట్ల 74 లక్షల 89 వేల బడ్జెట్‌ను ఆమోదించారు.

మున్సిపాలిటీ రెవెన్యూ ఆదాయం రూ. 3 కోట్ల 42 లక్షల 63 వేలుగా అంచనా వేశారు. ఇందులో సిబ్బంది జీతాలకు రూ. 1.70 కోట్లు, పారిశుద్ధ్య నిర్వహణకు రూ. 51.98 లక్షలు, కరెంటు చార్జీలకు రూ. 6 లక్షలు, రుణాల చెల్లింపులకు రూ. 20 లక్షలు, గ్రీన్ బడ్జెట్‌కు రూ. 33.60 లక్షలు, ఇంజినీరింగ్ నిర్వహణకు రూ. 17 లక్షలు, పరిపాలన ఖర్చులకు రూ. 42.55 లక్షలు, టౌన్ ప్లానింగ్‌కు రూ. 1.50 లక్షలు, డిపాజిట్లు మరియు అడ్వాన్స్‌లకు రూ. 9 లక్షలు కేటాయించారు. ఇక గ్రాంట్ల రూపంలో రూ. 21 కోట్ల 42 లక్షల 26 వేల ఆదాయం వస్తుందని అంచనా వేశారు. మొత్తం బడ్జెట్ వ్యయం రూ. 25 కోట్ల 80 లక్షల 84 వేలుగా కౌన్సిల్ ఆమోదించింది.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ చంద్రయ్య మాట్లాడుతూ... బడ్జెట్ అంచనాలను సభ్యులు సక్రమంగా అవగాహన చేసుకుని, తమ తమ వార్డుల్లో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. మున్సిపాలిటీ ఆదాయం పెంపుపై దృష్టి సారించాలని అన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ దొంత అంజలి మాట్లాడుతూ సభ్యుల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ప్రణాళికాబద్ధంగా వ్యయ, ఆదాయాలను సమతుల్యం చేస్తూ మున్సిపాలిటీ పురోగతికి కృషి చేస్తామని చెప్పారు. సమావేశంలో వైస్ చైర్‌పర్సన్ మోతుకూరి రాజేశ్వరి, వెంకటస్వామి గౌడ్, మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్, మేనేజర్ రాజశేఖర్, కౌన్సిలర్లు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# 104 సిబ్బందికి పెండింగ్ వేతనాలు విడుదల

● రూ. 20.05 కోట్లు మంజూరు...

ప్రభుత్వ ఉత్తర్వులు జారీ



**బలగం టీవీ, హైదరాబాద్**

దీర్ఘకాలంగా వేతనాల కోసం ఎదురుచూస్తున్న 104 సర్వీస్ ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. పెండింగ్‌లో ఉన్న వేతనాల చెల్లింపుకు రూ. 20 కోట్ల 5 లక్షలను విడుదల చేస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. అత్యవసర వైద్య సేవలు అందిస్తూ పేద ప్రజలకు సేవలందిస్తున్న 104 సిబ్బంది కష్టాలను పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. స్పెషల్ చీఫ్ సెక్రటరీ శిక్తా పట్నాయక్ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం 2025 ఏప్రిల్ నుంచి 2026 జనవరి వరకు ఉన్న 9 నెలల వేతన బకాయిలను ఉద్యోగులకు విడుదల చేయనున్నారు.

ఈ సమస్య పరిష్కారం కోసం తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బత్తిని సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో పలుమార్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క, ఆరోగ్య మంత్రి దామోదర రాజనర్సింహ తదితర అధికారులను కలిసి విజ్ఞప్తులు చేసినట్లు తెలిపారు. అసోసియేషన్ నిరంతర కృషి ఫలితంగా ప్రభుత్వం పెండింగ్ వేతనాల విడుదలకు ఆమోదం తెలిపి అధికారిక ఉత్తర్వులు జారీ చేసినందుకు బత్తిని సుదర్శన్ గౌడ్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రీడిప్లాయ్‌మెంట్ ద్వారా ఉద్యోగులకు పోస్టింగ్స్ కల్పించినందుకు కూడా ధన్యవాదాలు తెలిపారు. ఈ కృషిలో అసోసియేషన్ లీగల్ అడ్వైజర్ ఎన్. శ్యాం సుందర్, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కందకట్ల శరత్ బాబు, అసోసియేట్ ప్రెసిడెంట్ జాలిగామ అశోక్, కోశాధికారి యాదయ్య, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు శ్రీహరి, కార్యదర్శి ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజలను మభ్య పెట్టే అసత్య ప్రచారాలు మానుకోవాలి

**- బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డి**

**బలగం టీవీ, హైదరాబాద్**

రాష్ట్ర ప్రభుత్వం బహిరంగంగా దొరికిపోయిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి తెలిపారు. దొంగతనం చేసిన దొంగ మీద విచారణ చేయకుండా, పట్టుకున్న పోలీసు మీద విచారణ చేసినట్లుదన్నారు. శనివారం అసెంబ్లీలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ప్రస్తావించిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ వ్యవహారంపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన కామెంట్స్‌పై మీడియా సమావేశంలో జగదీష్ రెడ్డి మాట్లాడుతూ... సభ ఏకపక్షంగా పోతోందన్నారు. ప్రభుత్వంలో ఉన్న ఒక మంత్రి ఏ రకంగా ప్రభుత్వాదానికి గండి కొడుతున్నారో తేలిపోయింది. ఆ నాడు రేవంత్‌రెడ్డి ఎలాగైతే రూ.50 లక్షలతో బహిరంగంగా దొరికిపోయాడో, అంతకంటే విస్పష్టంగా డాక్యుమెంట్లతో, ఆధారాలతో పొంగులేటి దొరికిపోయాడన్నారు. సభలో ఉన్న మంత్రి చెప్పుకోవడానికి అవకాశముందని, నిరూపించుకోవడానికి అవకాశమున్నా సదురు మంత్రి స్పందించలేదన్నారు. హరీష్‌రావు ప్రస్తావించిన అంశంపై డిఫెండ్ చేయలేక అందరు మంత్రులు అలిసిపోయారన్నారు. అడ్డంగా దొరికిన రాఘవ కన్ స్ట్రక్షన్స్ మీద విచారణ చేయమని అడిగితే రేవంత్ రెడ్డి అందరిపై విచారణ చేయిస్తాడటా అని ఎద్దేవా చేశారు. ఎవరో వ్యాపారస్తులు చేస్తే వొదిలి పెట్టరు, అలాంటిది మంత్రికి సంబంధించినది ఎలా వదిలేస్తారని ప్రశ్నించారు. నాలుగు లక్షల రూపాయలకే సిట్టింగ్ జడ్జి విచారణ అడుగుతారా అని మంత్రులు ప్రశ్నిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు వెయ్యి రూపాయలు అవినీతి చేస్తే చర్యలు ఉండవా అని ప్రశ్నించారు. రాఘవ కన్ స్ట్రక్షన్స్ సంస్థకు అసలు అనుమతులు లేవని, ఇదే పెద్ద నేరమన్నారు. విద్యుత్ ఉన్నా అదికాదని డీజిల్ జెనరేటర్లతో అక్కడ పనులు నడుపుతున్నారంటే ఎంత ఆదాయం ఉంటే డీజిల్ జెనరేటర్లతో నడపాలన్నారు. కంపెనీ పొంగులేటి నాన్న పేరుతోఉండగా, డైరెక్టర్లు వారి కుటుంబ సభ్యులుగా ఉన్నారన్నారు. అయినా కూడా బుకాయిస్తున్నారని మండిపడ్డారు. గత పదేళ్ల విచారణ కాదు, గత 30 ఏళ్ల దానిపై విచారణ చేసినా మాకు నష్టం లేదన్నారు. మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు గంగుల, హరీష్ రావు, కేటిఆర్, రవిచంద్రపై ఏ నోటీసులతో అసెంబ్లీలో మాట్లాడారని, సభలో ఇష్టం వచ్చినట్లు బ్లాక్మెయిల్ చేస్తూ, బుల్డోజ్ చేస్తూ నడుపుతున్నారన్నారు. 2014 కు ముందు 39 కోట్ల ఆదాయం నుండి కేసీఆర్ నాయకత్వంలో పదేళ్లలో ఐదు వేల కోట్లకు చేరింది. ఎవరు ముందు పాలించి ఆదాయాన్ని మింగారని ప్రశ్నించారు. మీ పాలనలో ఇప్పటివరకు రెండు వేల కోట్ల రూపాయలు ఆదాయం రావాలి కానీ ఎంత వచ్చిందని ప్రశ్నించారు. కేసీఆర్ రూ. 876 రూపాయలు టన్ను ఇసుక ధర పెడితే రూ. 730 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. ఈ ప్రభుత్వం రూ. 1600 రూపాయలు పెట్టింది, దీనిప్రకారం రెండింతలు పెరగాలి, కానీ పెరగలేదని, జేబులు నింపుకుంటున్నారని ఆరోపించారు. కాళేశ్వరం పంపులు ఆన్ చేయకుండా, బ్యారేజ్ సేఫ్టీ పక్కన పెట్టి మరి ఇసుక మాఫియా ఎవరు చేస్తున్నారో కనబడుతుందన్నారు. బహిరంగంగా లారీ డ్రైవర్లు అక్కడ కొట్టుకుంటున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వానికి విచారణ జరిపించే హక్కు ఉందని, అయితే ఆరోపణ చేసిన దానిపై కాకుండా మాట్లాడిన వారిని బ్లాక్మెయిల్ చేయడమేంటన్నారు. మీ బెదిరింపులకు భయపడమన్నారు. ఇది చివర కాదని, కాంగ్రెస్ దోపిడిని బయటపెట్టడం మొదలు పెడతామన్నారు. నేరేళ్ల ఘటన తర్వాత ఎన్నికలు జరిగాయని, అక్కడ కేటీఆర్ 500ల మెజారిటీ వచ్చిందన్నారు. అయినా ఆధారాలు లేకుండా మాట్లాడుతున్నారని, మాపై ఆరోపణలు ఒక్కటి కూడా నిజమని ఇప్పటికీ తేల్చలేకపోయారని ఎద్దేవా చేశారు. మీ బెదిరింపులకు భయపడే ప్రశక్తే లేదన్నారు.

# ఫామ్ హౌస్ పోటీలకు వస్తారా? క్లబ్ హౌస్ పోటీలకు వస్తారా?

**బలగం టీవీ, హైదరాబాద్**

శాసనసభ సమావేశాల సమయంలో సభ్యుల ఆరోగ్యం కోసం క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. శనివారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో కలిసి ఆయన మాట్లాడారు. ముఖ్యంగా క్రీడల పట్ల యువతను మళ్లించడానికే క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. అయితే క్రీడల పోటీలను కేటీఆర్‌తోపాటు వారి పార్టీ బహిష్కరిస్తున్నదని, మరి ఫామ్ హౌస్ పోటీలకు వస్తారా? క్లబ్ హౌస్ పోటీలకు వస్తారా? అని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి ఆలోచన తీరు వేరని, యువతను క్రీడల వైపు మళ్ళించడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు. క్రీడల అంశాన్ని కూడా తప్పుపడుతూ బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారన్నారు. గంజాయి రహిత రాష్ట్రంగా మార్చడానికి ముఖ్యమంత్రి ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. హరీశ్ రావు ఒక కంపెనీపై అక్కసుతో మాట్లాడుతున్నారన్నారు. వారు పదేండ్లలో దోచుకుని, దాచుకున్నది ప్రజలు గమనించారని, ఫాం హౌస్ కు పరిమితం చేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ అధికారంలో ప్రవేశపెట్టిన బడ్జెట్ పద్దులతో మీ కుటుంబాలు మాత్రమే బాగుపడ్డాయని ఆరోపించారు. తమ బడ్జెట్ పద్దులతో ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయనే అక్కసుతో వ్యవహరిస్తున్నారన్నారు.

బినామీల పేర జరిగిన మైనింగ్ వ్యాపారంపై ఎంక్వైరీ...

రాఘవ కన్స్ట్రక్షన్‌పై మాత్రమే కాదు, పదేండ్లలో జరిగిన మైనింగ్ మాఫియాపై ముఖ్యమంత్రి ఎంక్వయిరీ వేశారని ఎమ్మెల్యే విజయరామారావు తెలిపారు. వారి బినామీల పేర జరిగిన మైనింగ్ వ్యాపారం పై ఎంక్వైరీ వేసి నిగ్గు తెల్చుతామన్నారు. మైనింగ్ మాఫియాను ప్రశ్నించిన వారిని జైళ్లలో వేసి వేధించారని, గోదావరి, మానెరులో ఇసుక మాఫియా రెచ్చిపోయారన్నారు. పాపాలు చేసి మేము ఏం చేయలేదు అనే విధంగా వ్యవహరిస్తున్నారన్నారు. అబద్ధాలతో ప్రజలను తప్పు దోవపట్టిస్తున్నారన్నారు. పదేండ్లు ఇష్టానుసారంగా వారి కుటుంబ సభ్యులను బినామీలుగా పెట్టుకొని దోచుకున్నారన్నారు. అనంతరం ఎమ్మెల్యే శంకరయ్య మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడేది ఒకటి కూడా చర్చించలేదన్నారు. ల్యాండ్, మైన్, డ్రగ్ మాఫియా చేపట్టి సత్యవంతులుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రజలకు నష్టం జరగకుండా ప్రభుత్వం నడుస్తున్న క్రమంలో జీర్ణించుకోలేక రౌడీలలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కేటీఆర్ నియోజకవర్గంలో ఇసుక మాఫియా అడ్డుకున్న వారిని తొక్కించి చంపిన ఘటనలున్నాయని గుర్తు చేశారు. రాష్ట్ర సంపద దోచుకొని, వ్యక్తిగత ఆస్తులు పెంచుకొని ప్రజా సంపద దిగమింగారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి సీఐడీ ఎంక్వైరీ వేయడాన్ని హర్షిస్తున్నామని తెలిపారు. మంచి అంశాలపై చర్చ జరుగుతున్న క్రమంలో పొంగులేటి శ్రీనివాస్‌పై నిందలు వేశారని ఎమ్మెల్యే ఆదినారాయణ తెలిపారు. తనకు రాజకీయ మార్గదర్శకులు పొంగులేటీనేన్నారు. రాఘవ కన్స్ట్రక్షన్ పై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పినప్పటికీ చిల్లరగా అసెంబ్లీలో వ్యవహరించారన్నారు. రాఘవ కన్స్ట్రక్షన్‌కు, పొంగులేటి కుటుంబానికి సంబంధం లేకున్నా నింద వేస్తున్నారని ఎమ్మెల్యే రామచంద్రునాయక్ అన్నారు. ప్రజల్లో వారిని అభాసుపాలు చేసే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. గడిచిన పదేండ్లలో జరిగిన మైనింగ్ అవినీతిపై సీబీసీఐడీ ఎంక్వైరీ వేస్తామన్నా సభలో వ్యవహరించిన తీరు ప్రజలు గమనించారన్నారు.

# చెల్లి నిర్మాత...అన్న హీరోగా బరిలోకి




## వరుణ్‌తేజ్ కొత్త సినిమాకు పవన్ క్లాప్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా, ఆయన సోదరి నిహారిక కొణిదెల నిర్మాణంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'బరి' శనివారం ఘనంగా ప్రారంభమైంది. పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ పతాకంపై రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌కు యువ దర్శకుడు యదువంశీ దర్శకత్వం వహిస్తున్నారు. అట్టహాసంగా పూజా కార్యక్రమాలు నిర్వహించగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా హాజరై చిత్ర యూనిట్‌ను ఆశీర్వదించారు. ముహూర్తపు సన్నివేశానికి పవన్ కళ్యాణ్ స్వయంగా క్లాప్ కొట్టడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా వరుణ్ తేజ్ భావోద్వేగానికి లోనవుతూ, తన బిజీ షెడ్యూల్ మధ్య కూడా పవన్ కళ్యాణ్ హాజరై ఆశీర్వదించడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. మెగా ఫ్యామిలీ మొత్తం ఒకే వేదికపై కనిపించిన ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. స్పోర్ట్స్ డ్రామాలు, వాస్తవిక కథలు అంటే మలయాళ సినిమాల వైపు చూస్తారనే అభిప్రాయం ఉందని, తెలుగు చిత్ర పరిశ్రమలో కూడా గొప్ప కంటెంట్ ఉందని, మన సంస్కృతి, మన విలువలను ప్రతిబింబించేలా సినిమాలు తెరకెక్కించగల సామర్థ్యం తమకుందని దర్శకుడు యదువంశీ స్పష్టం చేశారు. గతంలో కొత్త కాన్సెప్ట్‌లతో తెలుగు సినిమాలు సక్సెస్ సాధించిన ఉదాహరణలు ఉన్నాయని గుర్తుచేస్తూ, 'బరి'తో ప్రేక్షకులను కొత్త అనుభూతి కలిగించే ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు. 'కమిటీ కుర్రోళ్లు' చిత్రంతో గుర్తింపు పొందిన యదు వంశీ, మొదటి సినిమాతోనే మంచి పేరు తెచ్చుకున్నారు. ఇప్పుడు వరుణ్ తేజ్‌తో కలిసి రూరల్ స్పోర్ట్స్ డ్రామాగా 'బరి'ని రూపొందిస్తున్నారు. ఈ సినిమాలో వరుణ్ తేజ్ వాలీబాల్ ప్లేయర్ పాత్రలో కనిపించనుండటం విశేషం. సంక్రాంతి 2027 కానుకగా ఈ చిత్రాన్ని విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

# అక్షయ్‌ఖన్నాకు ప్రశాంత్ గ్రీటింగ్స్


## మహాకాళిపై త్వరలోనే వివరాలు వెల్లడిస్తామని ప్రకటన

బాలీవుడ్ నటుడు అక్షయ్ ఖన్నా కేవలం తన నటనతోనే మాట్లాడతారని, ఆయనతో కలిసి పనిచేయడం తనకు దక్కిన గౌరవమని ప్రశాంత్ వర్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా ప్రశాంత్ వర్మ ప్రత్యేక పోస్ట్‌ను పంచుకున్నాడు. నిజమైన టాలెంట్‌కు అరుపులు అవసరం లేదని నిరూపించే నటుడు అక్షయ్ ఖన్నా. ఆయన స్క్రీన్ ప్రెజెన్స్, పెర్ఫార్మెన్స్ ఎప్పుడూ ఒక ప్రత్యేకమైన క్లాస్‌ను చాటుతాయని ప్రశాంత్ వర్మ కొనియాడారు. అలాగే ప్రశాంత్ వర్మ తన సినిమాటిక్ యూనివర్స్ లో భాగంగా వీరిద్దరి కాంబినేషన్‌లో రాబోతున్న 'మహాకాళి', 'అధీర', మరియు 'జై హనుమాన్' చిత్రాల గురించి త్వరలోనే మరిన్ని అప్‌డేట్స్ ఇస్తామని హింట్ ఇచ్చాడు. అక్షయ్ ఖన్నా ప్రస్తుతం ప్రశాంత్ వర్మ నిర్మిస్తున్న 'మహాకాళి' చిత్రంలో అసుర గురువు 'శుక్రాచార్యుడి' పాత్రలో నటిస్తున్నారు. ఇది ఆయనకు తెలుగులో తొలి చిత్రం కావడం విశేషం. ప్రస్తుతం అక్షయ్ ఖన్నాకు సంబంధించిన షూటిం గ్ పార్ట్ పూర్తయిందని, అవుట్‌పుట్ చాలా అద్భుతంగా వచ్చిందని చిత్ర యూనిట్ వర్గాలు చెబుతున్నాయి. ప్రశాంత్ వర్మ క్రియేట్ చేస్తున్న ఈ మైథలాజికల్ యూనివర్స్ కోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు.





# కొత్త సినిమా కోసం మారుతి కసరత్తు



రాజా సాబ్ సినిమాతో ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయిన దర్శకుడు మారుతి సైలెంట్ అయ్యారు. ఈ నేపథ్యంలో కొంతకాలంగా సైలెంట్‌గా ఉన్న మారుతి తాజాగా తన తదుపరి ప్రాజెక్ట్‌పై అప్డేట్ ఇచ్చాడు. తన కొత్త సినిమా స్క్రిప్ట్ ప్రస్తుతం చివరి దశలో ఉందని, ఈ ప్రాజెక్ట్‌కు శ్రీరాముడి ఆశీస్సులు ఉన్నాయని ఆయన పేర్కొన్నాడు. ఇదిలా ఉండగా, మారుతి తదుపరి సినిమాకు 'హ్యాపీ పొంగల్' అనే టైటిల్ పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. ఈ చిత్రాన్ని ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా, తనకు సొంతమైన కామెడీ శైలిలో తెరకెక్కించనున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఈ సినిమాలో మెగా హీరో వైష్ణవ్ తేజ్ హీరోగా నటించే అవకాశాలు ఉన్నాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటివరకు అధికారిక ప్రకటన రానప్పటికీ, ఈ కాంబినేషన్‌పై ఇప్పటికే ఆసక్తి నెలకొంది. 'రాజాసాబ్' ఫలితం తర్వాత మారుతి మరింత జాగ్రత్తగా స్క్రిప్ట్‌పై పని చేస్తున్నట్లు కనిపిస్తోంది. తన తదుపరి సినిమాతో మళ్లీ హిట్ ట్రాక్‌లోకి రావాలని ఈ దర్శకుడు భావిస్తున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే ఈ ప్రాజెక్ట్‌పై పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

## దురంధర్-2 ఓ చెత్త సినిమా అక్కసు వెళ్లగక్కిన ఓవైసీ

ధురంధర్ 2' సినిమాపై హైదరాబాద్ ఎంపీ, మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ 'తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో ఆదిత్య ధర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టిస్తున్నప్పటికీ, ఒవైసీ మాత్రం దీనిని ఒక చెత్త సినిమాగా అభివర్ణించారు.ఒక మీడియా సదస్సులో ఒవైసీ మాట్లాడుతూ.. 'ధురంధర్ 2' వంటి మూడు గంటల పనికిరాని సినిమాలను చూసే సమయం తనకు లేదని అన్నారు. ఈ చిత్రం పూర్తిగా హింసను ప్రేరేపించేలా ఉందంటూ ఆయన మండిపడ్డారు. అసలు అది ఒక సినిమానా? అందులో మూడు గంటల పాటు కేవలం బూతులు, హింస తప్ప మరేమీ లేదు' అని ఆయన కొట్టిపారేశారు. ఈ సినిమాలో ముస్లింలను చిత్రీకరించిన




విధానంపై కూడా ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులు ఈ సినిమాకు బ్రహ్మరథం పడుతున్నారని గుర్తు చేయగా.. ఆయన తనదైన శైలిలో హైదరాబాదీ యాసలో స్పందిస్తూ, ఇలాంటి విషయాలను తాను పట్టించుకోనని తేల్చి చెప్పారు.



# రిషబ్‌శెట్టి సంచలన నిర్ణయం

## హోంబలే ఫిల్మ్స్ సహా పలువురి సోషల్ మీడియా అన్‌ఫాలో



దక్షిణాది సినీ పరిశ్రమలో సోషల్ మీడియా ప్రభావం ఎలా ఉంటుందో మరోసారి రుజువైంది. రిషబ్ శెట్టి చేసిన పని ఇప్పుడు టాలీవుడ్, సాండల్‌వుడ్ ఇండస్ట్రీల్లో హాట్ టాపిక్‌గా మారింది. తనకు బ్రేక్ ఇచ్చిన నిర్మాణ సంస్థతో పాటు అత్యంత సన్నిహితులను కూడా సోషల్ మీడియాలో అన్‌ఫాలో చేయడం సంచలనంగా మారింది. ప్రత్యేకంగా 'కేజీఎఫ్', 'సలార్', 'కాంతార' వంటి భారీ చిత్రాలను నిర్మించిన హోంబలే ఫిల్మ్స్ అధికారిక ఖాతాను రిషబ్ శెట్టి అన్‌ఫాలో చేయడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. అయితే ఆ సంస్థ అధినేత విజయ్ కిరగందూర్ వ్యక్తిగత ఖాతాను మాత్రం ఇంకా ఫాలో అవుతుండటం గమనార్హం. దీంతో సమస్య సంస్థతోనా? లేక నిర్వహణతోనా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.ఇది మాత్రమే కాదు, కన్నడ ఇండస్ట్రీలో తనకు అత్యంత సన్నిహితుడైన రాజ్ బి. శెట్టిను కూడా రిషబ్ అన్‌ఫాలో చేయడం మరింత చర్చనీయాంశమైంది. వీరిద్దరూ కలిసి ఎదిగిన స్నేహితులు కావడంతో ఈ పరిణామం ఇండస్ట్రీ వర్గాలను ఆశ్చర్యపరుస్తోంది. అదేవిధంగా 'కాంతార' చిత్రంలో నటించిన రుక్మిణి వసంత్‌ను కూడా అన్‌ఫాలో చేయడం ఊహాగానాలకు తావిస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో నెటిజన్లు వివిధ కోణాల్లో చర్చిస్తున్నారు. ఇది నిజంగానే వ్యక్తిగత విభేదాల ఫలితమా? లేక కొత్త సినిమా ప్రమోషన్ కోసం వేసిన స్ట్రాటజీనా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇదిలా ఉంటే, రిషబ్ శెట్టి కెరీర్ ప్రస్తుతం పీక్స్‌లో ఉంది. కాంతార సినిమాతో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఆయన, ఇప్పుడు వరుస భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ముఖ్యంగా జై హనుమాన్ చిత్రంలో హనుమంతుడి పాత్రలో కనిపించనుండటం ఆసక్తిని రేకెత్తిస్తోంది. అలాగే ఛత్రపతి శివాజీ మహారాజ్ బయోపిక్‌లో నటించేందుకు సిద్ధమవుతున్నారు. ఇలాంటి సక్సెస్ సమయంలో టీమ్ సభ్యులను సోషల్ మీడియా నుంచి దూరం పెట్టడం వెనుక అసలు కారణం ఏమిటనేది ఇప్పటికీ మిస్టరీగానే ఉంది. రిషబ్ శెట్టి ఈ అంశంపై స్పందించే వరకు ఈ సస్పెన్స్ కొనసాగడం ఖాయం.



